# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | బుధవారం-02- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 36 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


# కేసీఆర్,హరీష్ సంతకాలే తెలంగాణకు మరణ శాసనం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలంగాణకు గోదావరి,కృష్ణా జలాల్లో హక్కుల సాధన దిశగా స్పష్టమైన కార్యాచరణ
- తెలంగాణ జలాల విషయంలో రాజీ పడేది లేదు
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ప్రజా ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్




హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణకు గోదావరి, కృష్ణా నదుల జలాల్లో న్యాయమైన హక్కులు, కేటాయింపులు లభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులకు నికర జలాలపై కేటాయింపులు జరిగిన తరువాతే మిగులు, వరద జలాల అంశానికి పరిష్కారం దొరుకుతుందని పేర్కొన్నారు. మిగులు జలాలపై కూడా రెండు రాష్ట్రాలకు నిష్పత్తి ప్రకారం వాటాలు ఉండాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. పూలె ప్రజాభవన్‌లో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజా ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గోదావరి-కృష్ణా బేసిన్‌లో తెలంగాణ హక్కులపై చారిత్రక పరిణామాలు, రాష్ట్ర విభజన చట్టంలోని ప్రమాణాలు, ప్రస్తుతం చేపట్టిన ప్రాజెక్టులు, ఆంధ్రప్రదేశ్ చేపడుతున్న చట్ట విరుద్ధ ప్రాజెక్టుల వివరాలు, వాటిని అడ్డుకునేందుకు ప్రభుత్వం చేసిన చొరవలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రాల మధ్య జలవివాదాలకు పరిష్కారం కోసం కేంద్రం పెద్దన్నగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం పాత్ర పోషించకుండా వివాదాలను పెంచేలా వ్యవహరించడం సరైనదికాదని వ్యాఖ్యానించారు.

మిగతా 2లో..



## ఏపీ, తెలంగాణకు భారీ వర్ష సూచన

- మూడు రోజులు వానలే వానలు..

దేశ వ్యాప్తంగా పలు చోట్ల ఇటీవల కొన్ని రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షా లు కురుస్తున్నాయి. ఇక, తెలుగు రాష్ట్రాల్లో నిన్నటి నుంచి పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షా లు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఉత్తరబంగాళాఖాతం, ఆనుకుని ఉన్న బంగ్లాదేశ్, పశ్చిమబెంగాల్ తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో మరో మూడు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షా లు కురిసే అవకాశం ఉంది. తెలంగాణలోని 19 జిల్లాల్లో 3 రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షా లు పడే అవకాశం ఉందని పేర్కొంది. గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం కూడా ఉందని ప్రకటించింది. ఇక, ఏపీలోనూ మరో మూడు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షా లు కురిసే అవకాశం ఉంది.

## బీవీ పట్టాభిరామ్ కన్నుమూత



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:
ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ మరణించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఖైరతాబాద్‌లోని స్వగృహంలో ఆయన గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. హిప్నాటిస్టుగా ఆయన పేరు పొందారు. బుధవారం ఉదయం 9 గంటలకు స్వగృహం వద్ద అభిమానుల సందర్శనార్థం పట్టాభిరామ్ పార్థీవదేహాన్ని ఉంచుతారు.

2లో..




## ఆలయాల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు

- దేవాలయాల అభివృద్ధి కోసం రూ.1.42 కోట్లు
- మంత్రి సీతక్క విజ్ఞప్తితో నిధులు మంజూరు

ములుగు,తెలంగాణ ముచ్చట్లు:
ములుగు నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. దేవాలయాల అభివృద్ధి కోసం రూ.1.42 కోట్లు మంజూరు చేసింది. మంత్రి సీతక్క విజ్ఞప్తితో నిధులు మంజూరయ్యాయి. సీజీఎఫ్ నిధుల నుంచి రూ.1.42 కోట్లు మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

2లో..



## మేడిగడ్డ బరాజ్‌కు పెరుగుతున్న వరద

- లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

మహదేవపూర్ ,తెలంగాణ ముచ్చట్లు:
భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ (లక్ష్మీ) బరాజ్ వరద ప్రవాహం పెరుగుతోంది. ఎగువన కురుస్తున్న వర్షా ల కారణంగా మహారాష్ట్రలోని ప్రాణహిత నది, తెలంగాణలోని గోదావరి నదుల ప్రవాహం గత వారం రోజులుగా క్రమంగా పెరుగుతూ వస్తోంది.

2లో..




## నేను సౌమ్యుడిని కాదు

- తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా రామచందర్‌రావు ఏకగ్రీవ ఎన్నిక
- గోల్కొండ కోటపై కాషాయ జెండా ఎగరేయడమే తన లక్ష్యమని ప్రకటన
- తాను సౌమ్యుడిని కాదని, ప్రజా పోరాటాల్లో 14 సార్లు జైలుకు వెళ్లానని వెల్లడి
- కాంగ్రెస్ పార్టీ ఫేక్ న్యూస్ యూనివర్సిటీ నడుపుతోందని తీవ్ర విమర్శ
- పార్టీలో కొత్త, పాత తేడాల్లేవని, అందరూ కలిసి పనిచేయాలని పిలుపు

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే ఏకైక లక్ష్యమని, గోల్కొండ కోటపై కాషాయ జెండాను ఎగరేస్తామని ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన పార్టీ సభలో ఆయన తొలిసారిగా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. తనను సౌమ్యుడిగా భావించవద్దని, ప్రజా సమస్యలపై పోరాటంలో తాను ఎప్పుడూ ముందే ఉంటానని ఆయన హెచ్చరించారు. ఎంతోమంది కార్యకర్తలు, నేతల త్యాగాల పునాదులపైనే బీజేపీ నేడు ఈ స్థాయిలో నిలిచిందని రామచందర్‌రావు అన్నారు.

మిగతా 2లో..

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన

- అర్హమైన అన్నింటికి సానుకూల పరిష్కారం
- భూ భారతి పోర్టల్ లో దరఖాస్తుల నమోదు ప్రక్రియ పూర్తి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హమైన అన్నింటినీ సానుకూలంగా పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో..





## మహిళను వివస్త్రను చేసి,దాడి చేసిన ఘటనలో 25 మంది రిమాండ్

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన తాటికాయల గ్రామ ఘటన
రోజు,రోజుకి పెరుగుతున్న నిందితుల సంఖ్య
మూడు కార్లు,రెండు సెల్ ఫోన్లను సీజ్ చేసిన పోలీసులు

ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:

ఇటీవల ఓ మహిళను వివస్త్రను చేసి,దాడి చేసిన సంఘటన రాష్ట్రంలో సంచలనంగా మారిన విషయం విదితమే.ఈ సంఘటనకు సంబంధించి ఇప్పటి వరకు 25మంది నింధితులను అరెస్ట్ చేసి, రిమాండ్ విధించారు. సంఘటనకు సంబంధించి చిక్కుడు నాగరాజు తండ్రి లక్ష్మీనరసు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ధర్మసాగర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో పోలీసు దర్యాప్తు కొనసాగుతుండగా, నిందితులుగా గుర్తించిన పలువురిని రిమాండ్‌కు పంపారు.

మిగతా 2లో..

## మృతుల కుటుంబాలను కంపెనీ యాజమాన్యం ఆదుకోవాలి

- సిగాచీ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన
- ఇంతటి ఘోర ప్రమాదం తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటిదాకా జరగలేదు
- మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం అందించాలని కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశం
- బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది
- సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

సిగాచీ పరిశ్రమలో పేలుడు సంభవించి 45 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఇంతటి ఘోర ప్రమాదం తెలంగాణలోనే కాదు, తెలుగు రాష్ట్రాల్లోనూ ఇప్పటిదాకా జరగలేదన్నారు. మంగళవారం ప్రమాద స్థలిని పరిశీలించి, అధికారులతో సమీక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

మిగతా 2లో..



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# కేసీఆర్,హరీష్ సంతకాలే తెలంగాణకు మరణ శాసనం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ నిర్మిస్తున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు ఖచ్చితంగా జరిగితేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కేంద్రంపై అన్ని విధాల ఒత్తిడి తీసుకొస్తామని పేర్కొన్నారు.

తెలంగాణ నిర్మించనున్న ప్రాజెక్టులకు చట్టబద్ధమైన నికర జలాల కేటాయింపులు ముందుగా జరిగేలా చూడాలని, ఆ తర్వాత మిగులు, వరద జలాల అంశాన్ని తేల్చుకోవచ్చని చెప్పారు. మిగులు జలాల అంశంలోనూ రాష్ట్రానికి నిష్పత్తి ప్రకారం హక్కులు ఉంటాయని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత మాత్రమే మిగులు జలాల లెక్కలు తెలుస్తాయని వివరించారు.

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు 45 టీఎంసీల కేటాయింపుతో పాటు ఇతర ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రాలు ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. ఒకవైపు తెలంగాణ నికర జలాలకు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, మరోవైపు మిగులు జలాల పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు నిర్మించడం అన్యాయమని విమర్శించారు.




తెలంగాణ హక్కుల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం సాంకేతికంగా, రాజకీయంగా, న్యాయపరంగా సమయానుకూలంగా పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల్లో తీసుకున్న అనేక నిర్ణయాలు రాష్ట్రానికి విఘ్నంగా మారిన విషయంలో అసహనం వ్యక్తం చేశారు.

ఉమ్మడి రాష్ట్రంలో నికర జలాలపై జరిగిన స్పష్టమైన కేటాయింపులను గుర్తు చేస్తూ, విభజన అనంతరం ప్రాజెక్టులను పూర్తిచేయకుండా, అవసరమైన అనుమతులు తెచ్చుకోకుండా రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ రోజు ఈ స్థితి ఏర్పడిందని అభిప్రాయపడ్డారు. ఈ సమస్యల పరిష్కారానికి ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారుల చర్చలు అవసరమని, తుది స్థాయిలో అపెక్స్ కమిటీ సమక్షంలో చర్చించి మార్గం కనుగొనాల్సి ఉంటుందని తెలిపారు. సాంకేతిక అంశాలను ప్రభుత్వాల ముందు, రాజకీయ అంశాలను ప్రజల ముందు, న్యాయపరమైన అంశాలను న్యాయస్థానాల్లో ఉద్యమరూపంలో తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ప్రజలందరికి ఈ వాస్తవాలను వివరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపీలు,అధికారులు,కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తుపై సమగ్ర పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి దరఖాస్తుపై సరైన విచారణ జరపాలని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని అవసరమైన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలన్నింటినీ ఒకే డాక్యుమెంట్ గా భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు.

తిరస్కరణకు గురైన దరఖాస్తులను ఎందుకు తిరస్కరించవలసి వచ్చిందో అనే వివరాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారులకు అందించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి గారు మాట్లాడుతూ 594 మండలాల్లో 10,226 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని ఇందులో 8,27,230 దరఖాస్తులు వచ్చాయని ఇప్పటి వరకు 7,98,528 దరఖాస్తులను డేటా ఫార్మేట్ లో భూభారతి పోర్టల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలినవాటిని కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తిచేస్తామన్నారు.

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోభూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టం ద్వారా దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఏప్రిల్ 17వ తేదీ నుంచి జూన్ 20వ తేదీ వరకు దశల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందన్నారు. సర్వే నెంబర్లలో లోపాలు పిపిబి, ఆర్వోఆర్, నాలా, ఆర్ .ఎస్ .ఆర్ సవరణ, అప్పీల్స్, కోర్టుకేసులు, పోడుభూములు తదితర 30 రకాల భూ సమస్యలపై 8.27 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

ఈ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తే ధరణి పోర్టల్ మూలంగా తెలంగాణ ప్రజానీకం ముఖ్యంగా రైతాంగం ఎదుర్కొన్నసమస్యలు కళ్లకుకట్టినట్లు కనబడుతున్నాయన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన స్వార్థ పూరితమైన ఆర్వోఆర్ చట్టం 2020 వల్ల ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రజానీకానికి భూభారతి చట్టం ద్వారా విముక్తి కల్పిస్తామని ప్రకటించారు. కింది నుంచి పై స్థాయి వరకు మొత్తం రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక ఎజెండాగా తీసుకొని సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

రైతుల సంతోషమే ధ్యేయంగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వంలో వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని, అంకితభావంతో సానుకూల దృక్పథంతో ఈ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి అధికారులకు సూచించారు.




# నేను సౌమ్యుడిని కాదు

(మొదటి పేజీ తరువాయి)

''ప్రజాస్వామ్యబద్ధమైన, వికసిత తెలంగాణ నిర్మాణం బీజేపీతోనే సాధ్యం. అందుకే ప్రజలు మనవైపు ఆశగా చూస్తున్నారు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలి'' అని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా వంటి జాతీయ నాయకత్వం సహకారంతో తెలంగాణలో పార్టీని మరింత ముందుకు నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కొందరు తనను సౌమ్యుడిగా అభివర్ణిస్తున్నారని, కానీ అది నిజం కాదని రామచందర్‌రావు అన్నారు.

''నేను సౌమ్యుడిని కాదు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాడుతున్నాను. విద్యార్థుల హక్కుల కోసం పోరాడి 14 సార్లు జైలుకు వెళ్లాను. పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నాను. ప్రభుత్వంపై నా పోరాటం ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఉంటుంది. తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడతాను'' అని ఆయన స్పష్టం చేశారు.

**కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై రామచందర్‌రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ''కాంగ్రెస్ పార్టీ ఒక ఫేక్ న్యూస్ యూనివర్సిటీని నడుపుతోంది. సోషల్ మీడియాలో బీజేపీ నేతలను లక్ష్యంగా చేసుకుని ట్రోల్ చేస్తున్నారు. వారి తప్పుడు ప్రచారాలను మనం సమర్థంగా తిప్పికొట్టాలి'' అని ఆయన కార్యకర్తలకు సూచించారు. ప్రపంచంలోనే 14 కోట్ల సభ్యత్వాలతో అతి పెద్ద పార్టీ అయిన బీజేపీకి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం గర్వంగా ఉందని రామచందర్‌రావు తెలిపారు. తాను అధ్యక్షుడిగా కాకుండా ఒక సాధారణ కార్యకర్తగానే పనిచేస్తానని చెప్పారు. ''మన పార్టీలో కొత్త, పాత అనే తేడాలు లేవు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ బీజేపీ కుటుంబ సభ్యులే. పార్టీలోకి కొత్త రక్తం రావాలి. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరి పార్టీని బలోపేతం చేయాలి'' అని ఆయన కోరారు.

# మృతుల కుటుంబాలను కంపెనీ యాజమాన్యం ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో 147 మంది ఉన్నారని, వారిలో 57 మంది సురక్షితంగా బయటపడ్డారని అధికారులు తెలిపినట్లు సీఎం చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో రెస్క్యూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం అందించాలని కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించినట్లు వెల్లడిరచారు. ఈ అంశంపై ప్రభుత్వం తరఫున మంత్రులు ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చించనున్నారని చెప్పారు. తీవ్రంగా గాయపడి తిరిగి పనులు చేయలేని స్థితిలో ఉన్న బాధితులకు రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని ఆదేశించినట్లు సీఎం తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని చెప్పారు. మృతుల్లో తమిళనాడు, బీహార్, జార?ండ్



వాసులు అధికంగా ఉన్నారని వెల్లడిరచారు. మృతదేహాలను స్వస్థలాల తరలించడంలో ప్రభుత్వం సాయపడుతుందన్నారు. మృతుల పిల్లల చదువులకు ప్రభుత్వం సాయం చేయనుందని సీఎం చెప్పారు. యాజమాన్యాలు ఇకనైనా కార్మికులు, ఉద్యోగుల భద్రతపై ఫోకస్ చేయాలన్నారు. ప్రమాదాలను నివారించాలని, ప్రమాదాలు జరగకుండా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. నిర్లక్ష్యం ఉంటే కచ్చితంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికే ఘటనపై ప్రభుత్వం తరఫున దర్యాప్తు జరిపిస్తున్నామని సీఎం తెలిపారు.

## మహిళను వివస్త్రను చేసి,దాడి చేసిన ఘటనలో
# 25 మంది రిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

జూన్ 28న చిక్కుడు గంగ, ఉస్తమ్ రమేశ్, ఉస్తమ్ యకయ్య, ఉస్తమ్ స్వామి, ఉస్తమ్ వేణు, ఉస్తమ్ దేవమ్మ, ఉస్తమ్ రజిత, ఉస్తమ్ శ్రావణి, ఉస్తమ్ సంతోష్, ఉస్తమ్ స్వరూప, ఉస్తమ్ తిరుపతిని పోలీసులు రిమాండ్‌కు పంపించారు.

తర్వాతి రోజు జూన్ 29న నిందితురాలిగా ఉన్న రెడ్డబోయిన పార్వతమ్మను కూడా రిమాండ్‌కు తరలించారు.

జూలై 1న బొల్లరాజు, చిక్కుడు దేవేందర్, ఎర్ర ప్రభాకర్, దూబల రాజయ్య, మామిడాల వెంకటేశ్వర్లు, పేసరు రాములు, చిక్కుడు సాంబరాజు, చిక్కుడు రాజ పోశాలు, ఉస్తమ్ పోశాలు, పేసరు రమేశ్, బత్తిని రాజేశ్ లను పోలీసులు



అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరు పరచి రిమాండ్‌కు తరలించారు.

ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం 25 మందిని పోలీసులు రిమాండ్‌కు పంపించారు. దర్యాప్తులో భాగంగా 3 కార్లు, రెండు మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు ధర్మసాగర్ పోలీసులు తెలిపారు.



# బీవీ పట్టాభిరామ్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం మధ్యాహ్నం 3.00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు వెల్లడిరచారు. వ్యక్తిత్వ వికాసంపై ఆయన పలు పుస్తకాలు రాశారు. ఆయనకు భార్య జయ, కుమారుడు ప్రశాంత్ ఉన్నారు. 1949లో బీవీ పట్టాభిరామ్ జన్మించారు. ఆయన స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా. ఆయన తండ్రి పేరు రావ్ సాహెబ్ భావరాజు సత్యనారాయణ. కౌమారదశలో కాలి వైకల్యం కారణంగా.. ఆత్మన్యూనతా భావాన్ని జయించేందుకు ఇంద్రజాలికుడిగా, రచయితగా తనను తాను తీర్చిదిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్యను ఆయన అభ్యసించారు. ఆ సమయంలో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి వద్ద ఆ విద్యను ఆయన నేర్చుకున్నారు. ఒకటి రెండు టాలీవుడ్ చిత్రాల్లో సైతం ఆయన నటించారు.

# మేడిగడ్డ బరాజ్‌కు పెరుగుతున్న వరద

(మొదటి పేజీ తరువాయి)

రెండు నదుల ద్వారా సోమవారం బరాజ్ ఇన్లో 8,400 క్యూసెక్కుల వరద ప్రవాహం రాగా, మంగళవారం బరాజ్ ఇన్ ఫ్లో 10,600 క్యూసెక్కులకు పెరిగింది. దీంతో బరాజ్ లోని మొత్తం ఎనిమిది బ్లాక్ లలో ఉన్న 85 గేట్లను ఎత్తి అంతే మొత్తంలో వరద ప్రవాహాన్ని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. బరాజ్ లో ప్రస్తుత వరద ప్రవాహం సముద్ర మట్టానికి 89.40 మీటర్ల ఎత్తులో ఉన్నదని అధికారులు వెల్లడిరచారు. వర్షాల కారణంగా బరాజ్ కు వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు. మేడిగడ్డ బరాజ్‌లో క్రమం క్రమంగా వరద తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. గోదావరి పరివాహక గ్రామాలైన అంబటిపల్లి, పెద్దంపేట, లెంకలగడ్డ తో పలు గ్రామాల ప్రజలకు అధికారులు పలు సూచనలు చేశారు. మెడిగడ్డ బరాజ్ లో గేట్లు అన్ని ఎత్తివేయడం జరిగిందని, గోదావరి లో జాలర్లు చేపలు పట్టేవారు, ఇతరులు ఎవరు నది వద్దకు వెళ్లకూడని, వరద ముంపు ప్రాంతాల వైపు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.



# ఆలయాల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

గోవిందరావు పేట మండలం బుస్సాపూర్ జానకి రామాలయానికి రూ.12 లక్షలు, కొత్తగూడ మండలం గుంజేడులోని ముసలమ్మ ఆలయానికి రూ. 50 లక్షలు మంజూరు చేసింది తెలంగాణ ప్రభుత్వం. ములుగు మండలం జగ్గన్నపేట పుట్టా మల్లిఖార్జున స్వామి దేవాలయానికి రూ.30 లక్షలు, మల్లంపల్లిలోని వెంకటేశ్వరస్వామి దేవాలయానికి రూ.20 లక్షలు, ములుగు పట్టణంలోని నాగేశ్వరస్వామి దేవాలయానికి రూ.20 లక్షలు, రామాలయానికి రూ.10 లక్షలు మంజూరు చేసింది. త్వరలో టెండర్లు పిలిచి ఆలయ అభివృద్ధి పనులను నిర్వాహకులకు దేవదాయ శాఖ అధికారులు అప్పగించనున్నారు. నిధుల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక







# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

- పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- లక్ష్మీదేవిపల్లి మండలంలో పలుచోట్ల ఆత్మీయ సమావేశాలకు హాజరు
- వర్షంలోనూ కొనసాగిన ముమ్మర పర్యటన

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుని.. సత్తా చాటుదామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం లక్ష్మీదేవి పల్లి మండలంలోని బంగారు చెలక, మైలారం, గట్టుమల్ల, రేగళ్ల, లక్ష్మీదేవి పల్లి, చాతకొండ, సీతారాం పురం, తెలగ రామవరం, హేమచంద్రాపురం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాలకు హాజరయ్యారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షం కురుస్తున్నా.. పలుచోట్ల తడుస్తూ కూడా సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, పెద్దబాబు లతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి మరోసారి గట్టిగా బుద్ధి చెబుదామని కోరారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింతగా వివరించాలన్నారు. రూ. 22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని, 55 లక్షల ఇళ్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి రూ.4 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమాల్లో. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పట్టాభిరామ్ మృతిపై ముఖ్యమంత్రి సంతాపం

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



ప్రముఖ ఇంద్రజాలికుడు, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మానసిక వైద్యుడు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఇంద్రజాల విద్య ద్వారా మూఢనమ్మకాల నివారణకు పట్టాభిరామ్ తీసుకున్న చొరవను ముఖ్యమంత్రి గుర్తుచేశారు. సామాజిక అవగాహన పెంపొందించేందుకు, ప్రజల్లో విమర్శనాత్మక దృక్పథాన్ని కల్గించేందుకు ఆయన చేసిన కృషి అపూర్వమని పేర్కొన్నారు. ఇంద్రజాల విద్యను ఒక సామాజిక ఉద్యమంగా తీర్చిదిద్దిన పట్టాభిరామ్ లేని లోటు పూడ్చలేనిదని అన్నారు.

పట్టాభిరామ్ ఆత్మకు శాంతి చేకూరాలని ముఖ్యమంత్రి ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.




# ఖమ్మంలో వనజీవి రామయ్య జయంతి వేడుకలు

- దరిపల్లి అనంతరాములు కాలేజీలో మొక్కల వనమేళ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

దరిపల్లి అనంతరాములు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో, ప్రకృతి ప్రియుడు, వనాల రక్షకుడు వనజీవి దరిపల్లి రామయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. దరిపల్లి కిరణ్ స్వయంగా మొక్కలు నాటారు. అనంతరం, వనజీవి రామయ్య జీవితం, సేవా స్ఫూర్తి, పర్యావరణ పరిరక్షణ పట్ల ఆయన పట్టుదల గురించి విద్యార్థులతో వివరంగా చర్చించారు. వనజీవి రామయ్య తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా, రెడ్డిపల్లి గ్రామానికి చెందినవారు. పర్యావరణ పరిరక్షణను తన జీవిత లక్ష్యంగా ఎంచుకున్న రామయ్య, వేలాది చెట్లను స్వయంగా నాటి, లక్షలాది విత్తనాలను ప్రజల్లో పంచారు. సైకిల్‌పై తిరుగుతూ గ్రామాల్లో మొక్కల ప్రాముఖ్యతను చాటారు. ఆయనకు 2017లో భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ అవార్డు లభించింది.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటి, రామయ్య ఆశయాలను కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ విధంగా పర్యావరణాన్ని కాపాడాలన్న బాధ్యతను విద్యార్థుల్లో కలిగించేందుకు ఈ జయంతి వేడుకలు ప్రేరణగా నిలిచాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ – "మొక్కలు నాటి, వాటిని సంరక్షించడమే నిజమైన గౌరవార్థం. రామయ్య ఆశయాలను ప్రతి విద్యార్థి ఆచరించి అందుకు మనం కృషి చేయాలి" అని తెలిపారు.

దరిపల్లి అనంతరాములు కాలేజీ పర్యావరణం పట్ల తమ నిబద్ధతను చాటిచెప్పుతూ, ప్రతి సంవత్సరం ఈ జయంతిని ఘనంగా జరుపుకుంటామని తెలిపింది.

# అవిశ్రాంత వైద్యుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు రాష్ట్రాల్లో పార్టీని స్థాపించిన దగ్గర నుంచి అన్నగారి పక్కనే నడుస్తూ వారి ఆదేశాలతో చురుకైన కార్యకర్తగా యువ నాయకుడిగా పార్టీని ముందుకు నడిపిస్తూ ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో పార్టీని స్వయంగా తన భుజాలపై మోసి పార్టీని బలోపేతం చేసే దిశలో ప్రయాణిస్తూ అనేకమంది కార్యకర్తలను ఆహ్వానిస్తూ తిరుగులేని నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు సాధించుకొని మధిర నియోజకవర్గం నుండి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందినప్పటికీ ఎక్కడ వెను తిరగక ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీని వీడక నాటి నుంచి దృఢ సంకల్పంతో నేటి వరకు అనేక పదవులు పొంది పార్టీకి సేవ చేసిన నాయకుడు... టిడిపి కార్యకర్తలకు తన అభిమానులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా ముందుండే నాయకుడిలా వివిధ కారణాలతో మృతి చెందిన కార్యకర్తల ఇళ్లకు పరుగు పరుగున బయలుదేరి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని నింపే నిక్కర్సైన నాయకుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,

ఖమ్మం జిల్లాలోనే కాదు తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీకి పెద్ద దిక్కుగా రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడిగా ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా అందరి మన్ననలు పొందిన నాయకుడు. డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, అంతేగాక తన డాక్టర్ వృత్తిలో కూడా న్యాయం చేస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతూ తిరుగులేని వారి జీవిత ప్రస్థానానికి సలామ్ చేస్తున్న తెలుగు తమ్ముళ్లు...

డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి శ్రేణులు...



# వృద్ధురాలి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

- నిరుపేద కుటుంబంలో మరణించిన వారికి అండగా ఉంటాము
- పెద్దమందడి అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన సింగిరెడ్డి మణెమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందడం జరిగింది. పెద్దమందడి గ్రామంలోని దళిత వాడలో నిరుపేద కుటుంబంలో ఎవరైనా చనిపోతే వారికి అండగా నిలవాలని అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకోవడం జరిగింది . అందులో భాగంగానే మంగళవారం మరణించిన వృద్ధురాలి కుటుంబానికి అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు అందరూ కలిసి అండగా నిలిచి 11900/వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..ప్రత్యేకంగా గ్రామంలోని ఎస్సీ కాలనిలో ఆర్థికంగా లేనివాళ్ళకు, మరియు నిరుపేద కుటుంబంలో ఉన్నవారు ఎవరు మృతి చెందిన, ఎవరు కష్టంలో ఉన్న వారి పరిస్థితిని అర్థం చేసుకొని మేమున్నము అంటూ

గతకొంత కాలంగా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నందుకు పలువురు యూత్ కమిటీ సభ్యులను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# పోలీస్ అధికారులను సన్మానించిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

నూతనంగా ఎన్నికైన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వనపర్తి పోలీస్ అధికారులను సన్మానించారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం కమిటీ సభ్యులు వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, వనపర్తి టౌన్ ఎస్ఐ హరిప్రసాద్, రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి పోలీసు అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చింతకుంట విశ్వం బాబు, ద్యారపోగు వెంకటేష్, కె వెంకట్ గౌడ్, మాదారి భోజరాజు, జి వెంకటేష్,రామ్ చందర్, చిన్నమ్మ తామస్ తదితరులు పాల్గొన్నారు.



# శానిటేషన్ తనిఖీలు చేసిన జిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హన్మకొండ నగరంలోని 31, 7, 8 డివిజన్లలో శానిటేషన్ పరిస్థితులను జిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని డిసిల్టేషన్ పనులు నిరంతరం కొనసాగించాలని, డ్రెయిన్ పాయింట్ల వద్ద మెష్‌లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్లపై చెత్త వేయడం, అక్రమ నిర్మాణాల వల్ల ఏర్పడుతున్న అంతరాయాలను నివారించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను అధిక ప్రాధాన్యతతో పరిగణించి, స్వయంగా వారితో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. పారిశుధ్య కార్మికుల రక్షణకు అవసరమైన రెయిన్ కోట్లను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నగర పారిశుధ్య వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడంలో రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.



# డాక్టర్స్ కు టీడబ్ల్యూజేఎఫ్ శుభాకాంక్షలు

- డాక్టర్స్ కు టీడబ్ల్యూజేఎఫ్ శుభాకాంక్షలు
- డాక్టర్స్ డే సందర్భంగా పలువురు ప్రగతిశీల వైద్యులకు సన్మానం.. జ్ఞాపిక ప్రదానం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

డాక్టర్స్ డే సందర్భంగా ఖమ్మంలోని పలువురు ప్రగతిశీల వైద్యులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) బృందం శుభాకాంక్షలు తెలిపింది. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ తరపున ఆయా ఆస్పత్రులకు వెళ్లి ఫెడరేషన్ జ్ఞాపిక అందజేసి, శాలువ కప్పి యూనియన్ నేతలు సన్మానించారు. జర్నలిస్టులు, జర్నలిస్టుల కుటుంబాలకు 50 నుంచి 100% రాయితీ ఇస్తామని పలువురు డాక్టర్లు టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు హామీ ఇచ్చారు. టీడబ్ల్యూజేఎఫ్ బృందం శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన వైద్యులలో డాక్టర్లలో ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు కంభంపాటి నారాయణరావు, ప్రముఖ పిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్, చిన్నారి కేవీ కృష్ణారావు, యలమంచిలి రవీంద్రనాథ్, జనతా హాస్పిటల్ చీకటి భారవి, ఈఎన్ టీ స్పెషలిస్టు ప్రవీణ్ కుమార్, చెస్ట్ స్పెషలిస్ట్ కిశోర్ బాబు, న్యూరో సర్జన్ అప్పారావు, యూరాలజిస్టు భూపతినాయుడు, హృద్రోగ నిపుణులు ఎంఎఫ్ గోపీనాథ్, ఆర్థోపెడీషియన్స్ రవికుమార్ గౌడ్, కొలికొండ మహేంద్రకుమార్, గ్యాస్ట్రో స్పెషలిస్ట్ జంగాల సునీల్ కుమార్, న్యూరాలజిస్టు గుమ్మడి రాఘవేంద్రరావు, హర్షతేజ పేర్ల, దంతవైద్యులు పరుచూరి వెంకటేశ్వర రావు, జనరల్ మెడిసిన్ గంగరాజు, స్కిన్ స్పెషలిస్ట్ రాధిక, గైనకాలజిస్టు సుగుణ, డెంటిస్టు సింధూరి, ఈఎన్ టీ ఆధిత్యకుమార్, దొంతుల అభిషేక్ తదితరులను కలిసి శుభాకాంక్షలు తెలిపింది. డాక్టర్లను సన్మానించిన టీడబ్ల్యూజేఎఫ్ బృందంలో జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, జిల్లా బాధ్యులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, యెగినాటి మాధవరావు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, మధుసూదన్, తద





# సమ్మె బుక్లెట్ లు విడుదల చేసిన నేతలు!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

సత్తుపల్లి, జూలై 09 న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలని సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు మంగళవారం ఖమ్మం జిల్లా, సత్తుపల్లి పట్టణంలో జరిగిన తాపీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో పిలుపునిచ్చారు. ముందుగా సమ్మె జయప్రదం కోరుతూ నినదించారు. అనంతరం సమ్మె జయప్రదం కోరుతూ, ముద్రించిన బుక్లెట్ లు విడుదల చేశారు. సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు, కృష్ణారెడ్డి,శ్రీహరి పాల్గొన్నారు

బుధవారం-02- జూలై 2025

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: పొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా అధికారులతో సమీక్ష సమావేశం

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో ఉన్న విద్యార్థులకు మెరుగైన వసతులు, పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు అందించడాన్ని లక్ష్యంగా తీసుకుని మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి సమీక్షలో అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పలువురు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హాస్టళ్లలో ఉన్న విద్యార్థుల కోసం హెల్త్ కార్డులు రూపొందించాలి. అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ అవసరాలను తీర్చే ప్రణాళికలు రూపొందించాలన్నారు. పెంచిన డైట్, కాస్మెటిక్ ఛార్జీల అమలులో ఎలాంటి విళంబం ఉండకుండా కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.
కార్పొరేట్ ఆసుపత్రులతో సమన్వయం ద్వారా విద్యార్థులకు ఉచిత ఆరోగ్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్ని కార్యక్రమాల అమలుకు కఠినమైన క్యాలెండర్ రూపొందించి, మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఆరోగ్యశాఖ అధికారుల సమన్వయంతో వేగంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.



## డాక్టర్లు కు శుభాకాంక్షలు తెలియజేసిన బ్రెయినీ స్టార్స్ స్కూల్ విద్యార్థులు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**
డాక్టర్స్ డే సందర్భంగా బ్రెయినీ స్టార్స్ స్కూల్ విద్యార్థులు నగరంలోని డాక్టర్స్ నీ కలిసి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. సహకారనగర్ లో బ్రెయినీ స్టార్స్ మాంటిసోరి స్కూల్ విద్యార్థులు స్థానిక ప్రముఖ గైనోకాలజిస్ట్ డా బొల్లికొండ శ్రీదేవి ని, పిల్లల వైద్య నిపుణులు డా మలుసూర్ ఇలాహి ని, ప్రముఖ వైద్యులు డా అన్వర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ జైనుల్ పాషా మాట్లాడుతూ కరోనా సమయం లో డాక్టర్ లు చాలా బాగా పని చేశారని , వీరంతా కలిసి ప్రపంచని ఈ మహమ్మారి నుంచి కాపాడారాని, వీరంతా హీరో లు అని అన్నారు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో శైలజ , మాధవి , సునీత , నగీన, సాన్వేత, దీక్షిత్, హర్షవర్ధన్, మణిదీప్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి బండ్‌ను పరిశీలించిన కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:**
స్మార్ట్ సిటీ పథకం కింద వడ్డేపల్లి బండ్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ పరిశీలించారు. నగరానికి శ్వాసలుగా మారే ఈ బండ్ అభివృద్ధికి సంబంధించి హార్టికల్చర్ అధికారులు స్పష్టమైన అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలంటూ కమిషనర్ సూచించారు.
వడ్డేపల్లి బండ్‌లో చేపట్టిన మొక్కల సాగు, హరిత పరిసరాల అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా



బటర్ ఫ్లై పార్క్‌లో గల లోపాలను వెంటనే సరిచేయాలని ఆదేశిస్తూ, పర్యావరణ పరిరక్షణ విషయంలో రాజీ ఉండదని స్పష్టం చేశారు.

## పోతన నగర్ పరిసరాల్లో శానిటేషన్, అభివృద్ధి పనులపై మేయర్, కమిషనర్ సమీక్ష

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:**
పోతన నగర్12 మోరీల ప్రాంతం, బీట్ బజార్, మేదరివాడ, నవీన్ టాకీస్ ప్రాంతాల్లో శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అంశాలపై మంగళవారం మేయర్ గుండు సుధారాణి,జిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించారు. ప్రాంతాల్లో ఉన్న పారిశుధ్య లోపాలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నగర సమగ్రాభివృద్ధి దిశగా అభివృద్ధి పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేలా తగు సూచనలు చేశారు. శానిటేషన్, డ్రైనేజ్, రోడ్లు, నిర్మాణ అనుమతుల అంశాలపై సమగ్ర కార్యాచరణ చేపట్టాలని, విభాగాల మధ్య సమన్వయం పెంపొందించాలని మేయర్, కమిషనర్ సూచించారు.



# వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సేవలు కల్పించాలి

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**
ప్రజా భవన్‌లో దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ ఉన్నతాధికారులు, సంచాలకులతో డిప్యూటీ సిఎం బట్టి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వినియోగదారుల అవసరాలను తీర్చేలా ఆధునిక సాంకేతికత వినియోగాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ప్రస్తుతం 6,500 విద్యుత్ పంపిణీ మార్గాలలో 5,500 మార్గాల్లో యంత్రాంగాన్ని అమలు చేశామని, మిగిలిన వాటిలో కూడా వెంటనే పూర్తిచేసి పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. సంస్థకు నాణ్యతా ధృవీకరణ గుర్తింపు లభించినందుకు అధి



కారులు అభినందనీయులు అన్నారు. ఇదే ఉత్సాహంతో మరిన్ని గుర్తింపులు సాధించాలన్నారు. విద్యుత్ శాఖ సిబ్బందికి ప్రత్యేక దుస్తుల వ్యవస్థపై సూచనలు చేశారు. 1912 అత్యవసర సేవ ద్వారా సమస్యలకు పరిష్కారం అందించాలన్నారు. సూర్యశక్తి ఆధారిత విద్యుత్ ఉత్పత్తిపై సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నట్టు తెలిపారు. వినియోగదారుల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్పందన బృందాలు తక్షణమే ఘటన స్థలానికి చేరి సమస్యలు పరిష్కరించే విధంగా వ్యవస్థను మెరుగుపరచాలని సూచించారు. ఈ సమీక్షలో విద్యుత్ శాఖ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, దక్షిణ విద్యుత్ సంస్థ అధికారి ముషారఫ్ ఫారుఖీ, ఇతర సంచాలకులు, ప్రధాన నిఘా అధికారి తదితరులు పాల్గొన్నారు.





# తాటికాయలలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

- ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణానికి భూమి పూజ
- అధ్యక్షులుగా ఎర్ర రవీందర్,గౌరవ అధ్యక్షులుగా బొల్లెపాక నగేష్

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**
మండలంలోని తాటికాయల గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు జెండా గద్ద నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని గంగారపు శ్రీనివాస్ మాదిగ (ఎమ్మార్పీఎస్ & ఎంఎస్పీ మండల ఇంచార్జి), మండల అధ్యక్షుడు సోంపెల్లి అన్వేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా గ్రామస్థాయిలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా బొల్లెపాక నాగేష్ మాదిగ, అధ్యక్షులుగా ఎర్ర రవీందర్ మాదిగను ఎంపిక చేశారు. అధికార ప్రతినిధిగా పట్ల రవి, ఉపాధ్యక్షులుగా ఎర్ర ప్రణయ్, పట్ల చరణ్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర సంపత్, ప్రచార కార్యదర్శిగా ఎర్ర రాహుల్, కార్యదర్శిగా బొల్లెపాక ప్రవీణ్, సహాయ కార్యదర్శిగా బొల్లెపాక శ్యామ్, సలహాదారులుగా పట్ల ప్రవీణ్ బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా ఎర్ర వెంకటస్వామి, ఎర్ర యాదగిరి, నల్ల మొగిలి, పట్ల రాజమౌళి,పట్ల రాజయ్య, ఎర్ర చంద్రయ్య, ఎడ్ల వెంకటయ్య, ఎర్ర జనార్ధనులు, పట్ల రాజు, పట్ల వంశీ తదితరులు ఉన్నారు. కుల పెద్దలు, గ్రామ పెద్దలు, పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారి హత్య కేసులో ఇద్దరు అరెస్టు

**కాజీపేట తెలంగాణ ముచ్చట్లు**
కాజీపేటలో దారుణ హత్యకు గురైన వడ్డీ వ్యాపారం చేసే త్రిపురాది నవీన్ కుమారను దారుణ హత్య చేసిన ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. కాజీపేట పోలీస్ స్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి మాట్లాడుతూ కాజీపేట రైల్వే లో చింతల్ బస్తీ లో గడ్డం ప్రవీణ్ కుమార్, గుండ రజని లు ఇద్దరు రైల్వే ఉద్యోగులు ఇద్దరు కలిసి ఒకే ఎలక్ట్రిక్ లోకో షెడ్ లో పని చేస్తున్నారని తెలిపారు. ఈ ఇద్దరి మధ్య 2013 నుండి పరిచయం ఏర్పడి ఇద్దరి మధ్య శారీరక సంబంధం ఏర్పడిందని అన్నారు . గడ్డం ప్రవీణ్ కుమార్ కి 2013 సంవత్సరంలో రేణుకతో వివాహం జరిగిందని తెలిపారు. ఒక బాబు నిహన్ ఉన్నాడని తెలిపారు. గడ్డం ప్రవీణ్ కుమార్ అతని భార్యని అదనపు కట్నం కోసం వేదించగా వారిద్దరి మధ్య గొడవల జరుగగా అతని భార్య 2018 సంవత్సరంలో అతను ఉండే రైల్వే క్వార్టర్స్ లోనే ఉరి వేసుకొని చనిపోయిందని తెలిపారు. కాజీపేట పోలీస్ లు డౌరీ డెత్ కేసు నమోదు చేసి జైలు పంపడం జరిగిందన్నారు. గడ్డం ప్రవీణ్ కుమార్ జైల్లో ఉన్న సమయం లో ఏర్పడిన పరిచయం తో పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటుక బట్టీల ఓనర్ నల్లూరి సిద్దయ్యను కిడ్నాప్ చేసి ఎనిమిది లక్షల రూపాయలు డిమాండ్ చేసి వసూలు చేయగా, అప్పుడు పెద్దపల్లి జిల్లా, బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ లో కిడ్నాపింగ్ కేసు నమోదు అయిందని , అదే ముఠా తో కల్సి గడ్డం ప్రవీణ్ కుమార్, రజనీ లు సులభంగా డబ్బు సంపాదించాలని దొంగ నోట్లు చలామని చేస్తుండగా పలు పోలీస్ స్టేషన్లలో దొంగ నోట్లు కేసులు నమోదు లో జైలు కి వెళ్లారని తెలిపారు. ఇద్దరు కలిసి సహజీవనం చేస్తూ గడ్డం ప్రవీణ్ కుమార్ క్వార్టర్స్ లో ఉంటున్నారని తెలిపారు. గడ్డం ప్రవీణ్ కుమార్ కి మద్యం త్రాగడం



హత్య కేసులో నిందితులను అరెస్టు చూపుతున్న పోలీసులు

అలవాటై ఉద్యోగం సరిగ చేయగా సిక్ లో ఉన్నాడని, రజని సస్పెండ్ లో వున్నది శాలరీ రాక అప్పులు కావడంతో గడ్డం ప్రవీణ్ కుమార్ పని చేసే డీజిల్ లోకో షెడ్ నందు ఫైనాన్స్ వ్యాపారం చేసే త్రిపురాది నవీన్ కుమార్ వరంగల్ లో 6 నెలల క్రితం పరిచయం ఏర్పడి అతని వద్ద ఫైనాన్సు 4 శాతం 30,000/ రూపాయలను తీసుకోగా అట్టి డబ్బులు కట్టక పోయేసరికీ మిత్తి తోటి కలిపి మొత్తం 50000 రూపాయలు కావడంతో అట్టి డబ్బుల గురించి త్రిపురాది నవీన్ కుమార్ తరచుగా గడ్డం ప్రవీణ్ కుమార్ కి ఫోన్ చేసి డబ్బులు అడగడంతో గడ్డం ప్రవీణ్ కుమార్ రజని ఇద్దరం కలిసి నవీన్ కుమార్ ఎక్కువ బంగారు ఆభరనాలు పెట్టుకొని తిరుగుతున్నాడని నవీన్ కుమార్ ని చంపి అతని వద్ద డబ్బులు ఉన్నట్లయితే తీసుకొని అతని ఒంటి మీద ఉన్న బంగారాన్ని దొంగలించుకొని పోదామని నిర్ణయించుకొని, గడ్డం ప్రవీణ్ కుమార్ జూన్ 27 న మధ్యాహ్నం సమయములో నవీన్ కుమార్ కి ఫోన్ చేసి మొత్తం డబ్బులు ఇస్తా క్వార్టర్స్ కి రమ్మని చెప్పగా, నవీన్ కుమార్ తన స్కూటీ పై గడ్డం ప్రవీణ్ కుమార్ మాటలు నమ్మి అతని క్వార్టర్స్ వెళ్ళగా నవీన్ కుమార్ ని ఇంటిలోకి రమ్మని తలుపులు పెట్టి కూర్చోబెట్టినారని తెలిపారు .నవీన్ కుమార్ డబ్బుల గురించి గడ్డం ప్రవీణ్ కుమార్ ని అడుగుతుండగా వెంటనే అతని వద్ద ఉన్న కత్తి తీసి కుడి కంటి పైన, ఎడమ కంటి బొమ్మ పైన, వెనక నడుము పైన ఇష్టం వచ్చినట్లు కత్తితో పొడిచినాడని తెలిపారు .తర్వాత అతను క్రింద పడి రక్త స్రావం అవుతుండగా అతనితో సహజీవనం చేస్తున్న రజిని అతని రెండు కాళ్లు ఆమె వద్ద ఉన్న చున్నితో కట్టి గట్టిగ పట్టుకోగా గడ్డం ప్రవీణ్ కుమార్ పక్కనే ఉన్న బండ రాయితో అతని తల మీద బాదగా అతను చనిపోయినాడని నిర్ధారించుకున్న తరువాత వారిద్దరూ కలిసి నవీన్ కుమార్ ఒంటి మీద ఉన్న బంగారం మొత్తం (15) తులాలు దోచుకొని సెల్ ఫోన్ తీసుకొని పారిపోయినారని తెలిపారు. మంగళవారం ఉదయం కడిపికొండ బ్రిడ్జి వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా అదే సమయంలో ప్రవీణ్ కుమార్ రాయల్ రాయల్ ఎన్ఫీల్డ్ బండి మీద కడిపికొండ బ్రిడ్జి వద్దకి వచ్చి పోలీస్ వారిని చూసి బయపడి పారిపోవుటకు ప్రయత్నించగా వెంటనే పోలీసులు అతన్ని వెంబడించి పట్టుకొని విచారించగా, నవీన్ కుమార్ రజని కలసి చంపిన విషయం చెప్పగా వెంటనే ఇద్దరు పంచులను పిలిపించుకొని నిందితుని తో సహా అతని క్వార్టర్స్ కి వెళ్ళగా అతను రజని కలిసి నవీన్ కుమార్ ని చంపడానికి ఉపయోగించిన రక్తపు కత్తి, రక్తపు బండ రాయి ని మృతిని స్కూటీ ని ఫోన్ ని చూపించారని తెలిపారు. గడ్డం ప్రవీణ్ కుమార్ ని దొంగలించిన సొత్తు అడుగగా రజని తో మా యొక్క సొంత గ్రామము మర్రిగూడెం కి పంపినానని చెప్పి అతని తో వస్తే ఇట్టి దొంగలించిన సొత్తుని చూపిస్తానని చెప్పాడని తెలిపారు. వెంటనే మేము పంచుల సమక్షంలో వాటిని మేము పంచులము నిందితుని బండి ని పరిశీలించి చూడగా రాయల్ ఎన్ఫీల్డ్, నెంబర్ TG30A0942, సెల్ ఫోన్ స్వాదీనం చేసుకొని, తర్వాత పోలీసులు రజని ని అరెస్ట్ చేసి పులిగోరు లాకెట్ తో ఉన్న బంగారు గొలుసు దాన్ని పరిశీలించగా కెంపు రాయి, ముత్యాలు వైట్ స్టోన్స్, గ్రీన్ రాయి ఉన్నది సుమారు (55 గ్రాములు), రుద్రాక్ష మాల దండ దాన్ని పరిశీలించగా బంగారు తీగ తోటి 61 రుద్రాక్షలు ఉన్నాయని సుమారు (25 గ్రాములు), ఎనిమిది (08) చేతి బంగారు ఉంగరాలు వాటిని పరిశీలించగా వాటిలో ఒకటి ముత్యంతో వున్నా బంగారు ఉంగరం, ఒకటి వెంకటేశ్వర్ల బంగారు ఉంగరం, ఒకటి సాయిబాబా బంగారు ఉంగరం, ఒకటి గోల్డ్ డిజైన్ బంగారు ఉంగరం, ఒకటి పూర్ణకుంభ వెంకటేశ్వర్ల బంగారు ఉంగరం, ఒకటి ముత్యం తో ఉన్న బంగారు ఉంగరం, పగడం తో ఉన్న బంగారు ఉంగరం, ప్లేన్ బంగారు రింగ్ సుమారు (40 గ్రాములు) బంగారు చేతి కడియం (35 గ్రాములు) మృతుని సెల్ ఫోన్ లు స్వాధీన చేసుకున్నామని తెలిపారు.వీరి ఇద్దరి పై గతం లో (5) కేసులు ఉన్నాయని తెలిపారు. మద్యానికి, జల్సాలకు అలవాటు పడి ఉద్యోగాలు సరిగా చేయక సస్పెండ్ కావడంతో సులబంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశం తో ఈ హత్యా చేశారని తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ ఇద్దరి నిందితులపై రౌడీ షీట్ పీడీ యాక్ట్ కేసులను కూడా నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజీపేట సిఐ వై. సుధాకర్ రెడ్డి , ఎస్సై నవీన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సర్వేశ్వర్, కానిస్టేబుల్ లు శ్రీనివాస్, శ్రీధర్, భాస్కర్, విష్ణు లు ఇట్టి కేసు ను చేదించినందున వారిని కాజీపేట ఏసిపి అభినందించారు.

# ఈ-పాస్‌పోర్ట్ సేవలు దేశవ్యాప్తం..?




దేశంలో పాస్‌పోర్ట్ సేవల వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టింది. పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ (పీఎస్పీ) వెర్షన్ 2.0లో భాగంగా ఈపాస్‌పోర్ట్‌ను ప్రవేశపెట్టింది. పాస్‌పోర్ట్‌ల భద్రతను మెరుగుపరచడం, ఇంటర్నేషనల్ ప్రయాణాలను స్ట్రీమ్‌లైన్ చేయడం, నకిలీ, ట్యాంపరింగ్ నుంచి పాస్‌పోర్ట్ హోల్డర్ల వ్యక్తిగత డాటాను సంరక్షించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఇప్పటివరకు పైలట్ ప్రాజెక్టుగా కొద్ది నగరాలకే పరిమితమైన 'ఈపాస్‌పోర్ట్' సేవలను దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. 'పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ (పీఎస్‌పీ) 2.0' కింద ఈ అత్యాధునిక సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ గతవారం అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కొత్త విధానం ప్రయాణికులకు పూర్తిస్థాయి డిజిటల్ ఇండియా అనుభూతిని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఏమిటీ ఈపాప్‌పోర్ట్? : ఇది సంప్రదాయ పేపర్ డాక్యుమెంట్ వంటిదే. ఈపాస్‌పోర్ట్ కవర్‌పై బంగారు వర్ణపు చిన్న సింబల్ ఉంటుంది. సంప్రదాయ పాస్‌పోర్ట్‌లకు భిన్నంగా ఇందులో ఎలక్ట్రానిక్ చిప్ ఉంటుంది. రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్ఎఫ్ఐడీ) టెక్నాలజీతో ఈపాస్‌పోర్ట్ అనుసంధానమై ఉంటుంది. పాస్‌పోర్ట్ కవర్‌లో చిప్, యాంటెన్నా పొందుపరిచి ఉంటాయి. ఈ చిప్‌లోనే పాస్‌పోర్ట్ హోల్డర్ల వ్యక్తిగత, బయోమెట్రిక్ డాటా తదితర కీలకమైన వివరాలు నిక్షిప్తమై ఉంటాయి. తద్వారా అంతర్జాతీయ ప్రయాణాల సమయంలో అథెంటికేషన్ సులభతరం అవుతుంది.

ఈపాస్‌పోర్ట్ వల్ల లాభాలు : భద్రత మెరుగుపడుతుంది. నకిలీ, ఫోర్జరీ, వ్యక్తిగత సమాచారం చోరీ నుంచి ఇందులో ఉండే డిజిటల్ సంతకంతో కూడిన చిప్ రక్షణ కల్పిస్తుంది. అంతర్జాతీయ ప్రయాణాల సామర్థ్యం పెరుగుతుంది. ఇందులో ఉండే చిప్ సాయంతో ఇమ్మిగ్రేషన్ అధికారులు చాలా తక్కువ సమయంలో అథెంటికేషన్ చేయగలుగుతారు. సరిహద్దుల్లో తనిఖీలు వేగవంతమవుతాయి. చిప్‌లో స్టోర్ చేసిన సున్నితమైన డాటాను ఇందులోని పబ్లిక్ కీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (పీకేఐ)ఎన్‌క్రిప్ట్ చేస్తుంది. తద్వారా ఆ డాటాను ఎవరూ యాక్సెస్ చేయలేరు. అన్‌ఆథరైజ్డ్ వర్గాలు అందులోని సమాచారాన్ని మార్చలేవు.

దరఖాస్తు ప్రక్రియ ఇలా.. : ఈపాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునే వారు ముందుగా అధికారిక పాస్‌పోర్ట్ సేవా ప్లాట్‌ఫామ్‌ను సందర్శించాలి. కొత్త వినియోగదారులు అకౌంట్ క్రియేట్ చేసుకోవాలి. ఇప్పటికే అకౌంట్ ఉన్నవారు నేరుగా లాగిన్ కావొచ్చు. ఆన్‌లైన్‌లో అప్లికేషన్ ఫారంను నింపి, సమీపంలోని పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (పీఎస్‌కే) లేదా పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రంలో (పీఓపీఎస్‌కే) అపాయింట్‌మెంట్ తీసుకోవాలి. ఇపాస్‌పోర్ట్ కోసం నిర్ణీత ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలి. అనంతరం బయెమెట్రిక్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ కోసం షెడ్యూల్ చేసిన తేదీన పీఎస్‌కే లేదా పీఓపీఎస్‌కేను సందర్శించి ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. మెటల్, ఆటో, రియాల్టీ, ఎఫ్ఎంసీజీ షేర్లలో బలమైన అమ్మకాలతో మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. అయితే, పీఎస్‌యూ బ్యాంక్, ఐటీ, మీడియా రంగ్లాలో కొనుగోళ్లతో నిఫ్టీ 25,500 ఎగువన ముగిసింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 84,027.33 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 84,099.53 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 83,482.13 పాయింట్లకు పడిపోయింది. చివరకు 452.44 పాయింట్లు తగ్గి 83,606.46వద్ద ముగిసింది. నిఫ్టీ 120.75 పాయింట్లు తగ్గి 25,517.05 వద్ద స్థిరపడిరది. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.8శాతం పెరిగింది. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ కూడా రికార్డు స్థాయిలో 57,614.50 పాయింట్లకు పెరిగింది. ఆ తర్వాత 0.2శాతం తగ్గి 57,312.75 వద్ద ముగిసింది. నిఫ్టీలో టాటా కన్స్యూమర్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హీరో మోటోకార్ప్, మారుతి సుజుకి ప్రధానంగా నష్టాలను చవిచూశాయి. ట్రెంట్, ఎస్‌బీఐ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, భారత్ ఎలక్ట్రానిక్స్, జియో ఫైనాన్షియల్ లాభపడ్డాయి. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 2.6 శాతం పెరిగింది. ఫార్మా ఇండెక్స్ 0.5 శాతం పెరిగింది. రియాల్టీ, ఎఫ్ఎంసీజీ, ఆటో, మెటల్ నష్టాల్లో ముగిశాయి. తెలంగాణలో రియాక్టర్ పేలుడు కారణంగా సిగాచి ఇండస్ట్రీస్ షేర్లు 11శాతం పతనమయ్యాయి. ఐడీబీఐ బ్యాంక్ షేర్లు ఒకశాతం పెరిగాయి. ఎండీసీఈ వో రాజీనామాతో కర్నాటక బ్యాంక్ షేర్లు 5శాతం పడిపోయాయి. దీపక్ ఫెర్టిలైజర్స్, సిటీ యూనియన్ బ్యాంక్, ఈఐడీ ప్యారీ, లారస్ ల్యాబ్స్, ఆదిత్య బిర్లా క్యాపిటల్, లాయిడ్స్ మెటల్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఎస్ఆర్ఎఫ్, పూనవాలా ఫిన్‌కార్ప్, అబాట్ ఇండియా, రామ్‌కో సిమెంట్స్, ఎల్‌టీ ఫైనాన్స్, రెడిరగ్టన్, జిల్లెట్ ఇండియా, హ్యుందాయ్ మోటార్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, మాక్స్ ఫైనాన్షియల్, సోలార్ ఇండస్ట్రీస్ వంటి 150 కంటే ఎక్కువ స్టాక్‌లు బీఎస్‌ఈలో 52 వారాల గరిష్ట స్థాయిని తాకాయి.




# ముగ్గురు ఓపెన్‌ఏఐ నిపుణులను నియమించుకున్న మెటా కంపెనీ..

ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం భారీగా పెరిగింది. ఈ క్రమంలో టెక్ కంపెనీల మధ్య పోటీ తీవ్రతరమైంది. తాజాగా, %ాజూవఅ AI జజుూ% సామ్ ఆల్ట్‌మన్ చేసిన మెటా కంపెనీపై సంచలన ఆరోపణలు చేశారు. సామ్ ఆల్ట్‌మన్ మాట్లాడుతూ.. మెటా కంపెనీ %ాజూవఅ AI% ఉద్యోగులను ఆకర్షించేందుకు భారీ ప్యాకేజీలు ఆఫర్ చేస్తోందన్నారు. మెటా కంపెనీ కొందరు ఉద్యోగులకు మిలియన్ డాలర్లు అంటే భారతీయ కరెన్సీలో రూ.833 కోట్ల వరకు ఆఫర్ చేస్తుందని పేర్కొన్నారు. ఓపెన్ ఏఐ తమకు ప్రధాన పోటీదారుగా కనిపిస్తున్నందున వల్లే మెటా ఈ రీతిలో దూకుడుగా ప్రవర్తిస్తోందని ఆయన ఆరోపించారు. వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదిక సైతం ఈ ఆరోపణలకు బలాన్ని ఇచ్చింది. నివేదిక ప్రకారం.. మెటా కంపెనీ ఓపెన్ ఏఐ జ్యూరిచ్ కార్యాలయంలో పని చేసిన ముగ్గురు ప్రముఖ ఏఐ పరిశోధకులు అలెగ్జాండర్ కోలెస్నికోవ్, లూకాస్ బేయర్, జియాహువా జై లను తీసుకుందని.. వీరు ఓపెన్ ఏఐలో అనుభవజ్ఞులని.. సాంకేతిక నిపుణులుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. కృత్రిమ మేథాలో వెనుకపడిపోతామన్న భయంతో మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ సూపర్ ఇంటెలిజెన్స్ టీమ్‌ను నిర్మించేందుకు ప్రతిభావంతులను తీసుకోవాలని నిర్ణయించారు. గత కొన్ని సంవత్సరాల్లో మెటా నుంచి అనేక మంది ఏఐ నిపుణులు బయటకు వెళ్లిపోయారు. దాంతో కంపెనీకి చెందిన ఏఐ ప్రాజెక్టుల వేగం మందగించింది. ఈ పరిస్థితిలో మార్పులు తీసుకువచ్చేందుకు రిక్రూట్‌మెంట్‌పై జుకర్ బర్గ్ దృష్టి సారించారు. ఓపెన్ ఏఐ, గూగుల్ వంటి కంపెనీలు ఏఐలో ముందు వరుసలో ఉండగా.. మెటా సైతం తన స్థానాన్ని పదిలం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నది.

# భారీగా తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర..?

గుడ్‌న్యూస్.. జూలై నెల శుభవార్తతో ప్రారంభమైంది. ఈ ఉదయం చమురు మార్కెటింగ్ కంపెనీలు ఎల్‌పీజీ సిలిండర్ల ధరలను తగ్గించడం ద్వారా సామాన్యులకు ఉపశమనం కలిగించాయి. ప్రతి నెల మొదటి తేదీన చమురు మార్కెటింగ్ కంపెనీలు గ్యాస్ సిలిండర్ల ధరలను సవరిస్తాయి. ఈ నెల సిలిండర్ రేటును తగ్గించాలని నిర్ణయించారు. దేశ వ్యాప్తంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించినట్లు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. 19కేజీల సిలిండర్ ధరను రూ.58.50 మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో ఢల్లీలో సిలిండర్ రేటు రూ.1,665కు చేరింది. తగ్గించిన ధరలు ఇవాల్టి(జులై 1) నుంచి అమల్లోకి వచ్చాయి. అటు గృహ అవసరాలకు ఉపయోగించే డొమెస్టిక్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఇకపోతే, మారిన గ్యాస్ ధరలు స్థానిక పన్నుల ఆధారంగా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రేటు ఉంటుంది.



# ఈ స్టిక్కర్ లేకపోతే వాహనదారులకు రూ.5000 జరిమానా..!




**సుప్రీం కోర్టు రూల్స్ అమలు..!**

సమీపంలోని ఫిట్టింగ్ సెంటర్‌ను ఎంచుకుని, ఆన్‌లైన్‌లో చెల్లింపు చేయండి. మీ సౌలభ్యం కోసం స్టిక్కర్‌ను మీ ఇంటికి లేదా వర్క్‌షాప్‌కు డెలివరీ చేసుకునే అవకాశం కూడా ఉంది. ఎంచుకున్న తేదీన, మీరు మీ వాహనంతో నిర్దేశించిన ప్రదేశానికి చేరుకుని స్టిక్కర్‌ను.

మీ వాహనంపై స్టిక్కర్ ఉందా? మీరు దీని పేరు మొదటిసారి వింటున్నారా? ఇది కలర్‌కోడెడ్ స్టిక్కర్. దీనిని సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం వాహనం విండ్‌షీల్డ్‌పై అతికించాలి. ఈ వ్యవస్థ ఏప్రిల్ 1, 2019 నుండి అమలు చేశారు. కానీ ఇప్పుడు కోర్టు దాని కఠినమైన నిబంధనలను పాటించాలని ఆదేశించింది. ఈ స్టిక్కర్ వాహనంపై అతికించకపోతే సర్టిఫికేట్, రిజిస్ట్రేషన్ బదిలీ, డూప్లికేట్ లేదా హైపోథెకేషన్ వంటి సేవలు అందుబాటులో ఉండవని స్పష్టం చేస్తున్నారు అధికారులు. ఈ స్టిక్కర్ దేని గురించో తెలుసుకుందాం.

కలర్ కోడెడ్ స్టిక్కర్ అంటే ఏమిటి?: హైసెక్యూరిటీ నంబర్ ప్లేట్లు స్టిక్కర్ అనేది వివిధ రంగులలో వచ్చే హోలోగ్రామ్ స్టిక్కర్. ఇది వాహనం ముందు గాజుపై అతికించాల్సి ఉంటుంది. వాహనం నడిచే ఇంధనం, అంటే పెట్రోల్, డీజిల్, లేదా ఎలక్ట్రిక్‌ను గుర్తించడం దీని ప్రధాన ఉద్దేశ్యం. ఢల్లీలో పెరుగుతున్న కాలుష్యాన్ని తనిఖీ చేయడం సుప్రీంకోర్టు తప్పనిసరి చేసింది. నిబంధనలను పాటించకపోతే రూ.2000 నుండి గరిష్టంగా రూ.5000 వరకు జరిమానా విధించవచ్చు. ప్రస్తుతానికి ఇది ఢల్లీకి మాత్రమే తప్పనిసరి చేశారు. ఆ తర్వాత దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఇది వర్తించవచ్చు. స్టిక్కర్ మూడు రంగులలో లభిస్తుంది. ఇవి మీ వాహనం ఇంధనం ప్రకారం అతికించనున్నారు. మీ వాహనం పెట్రోల్ లేదాతో నడుస్తుంటే దానిపై నీలిరంగు స్టిక్కర్, డీజిల్ వాహనాలపై నారింజ స్టిక్కర్, అదే ఎలక్ట్రిక్ వాహనాలకు ఆకుపచ్చ స్టిక్కర్ అతికించనున్నారు. అలాగే ఇతర వాహనాలకు బూడిద రంగు స్టిక్కర్ అతికిస్తారు. ఈ రంగులు వాహనాన్ని గుర్తించడం, వాహనం ఏ ఇంధనంతో నడుస్తుందో చెప్పడం సులభం చేస్తాయి. దీనితో పాటు పాత, మరింత కాలుష్య కారకాల వాహనాలను గుర్తించి తనిఖీ చేయవచ్చు. సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం ఢల్లీలో ఈ నియమం వర్తిస్తుంది.

స్టిక్కర్‌లో నమోదు చేసిన సమాచారం, దాని ప్రయోజనాలు : ఈ స్టిక్కర్ ప్రధాన ప్రయోజనం ఏమిటంటే ఇది వాహనం ఇంధనానికి సంబంధించిన సమాచారాన్ని రంగుల ద్వారా చూపిస్తుంది. ఇది ట్రాఫిక్ పోలీసులకు కాలుష్య కారకాల వాహనాలను గుర్తించడంలో సహాయపడుతుంది. ఇది నకిలీ నంబర్ ప్లేట్లు, వాహన దొంగతనం, అక్రమ వాహనాలను నియంత్రించడాన్ని కూడా సులభతరం చేస్తుంది. ఈ స్టిక్కర్‌లో వాహనం రిజిస్ట్రేషన్ నంబర్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, రిజిస్ట్రేషన్ అథారిటీ, ఇంధన రకం గురించి సమాచారం ఉంటుంది. సుప్రీం కోర్టు ఢల్లీఎన్‌సిఆర్‌లో దీనిని తప్పనిసరి చేసింది. రూల్స్ పాటించకపోతే రూ. 5000 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

# అపోలో హాస్పిటల్స్ వ్యాపారాల విభజన




ప్రముఖ హాస్పిటల్ దిగ్గజం అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (ఏహెచ్‌ఈఎల్) తన వ్యాపారాలను పునర్ వ్యవస్థీకరిస్తోంది. ఇందులో భాగంగా అపోలో హాస్పిటల్స్‌కు... చెందిన ఫార్మసీ, డిజిటల్ హెల్త్ వ్యాపారాలను ఒక ప్రత్యేక కంపెనీగా విభజించి, ఆ కంపెనీ షేర్లను స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ చేయాలని నిర్ణయించింది. సోమవారం జరిగిన సమావేశంలో అపోలో హాస్పిటల్స్, దాని అనుబంధ సంస్థ అపోలో హెల్త్ కంపెనీ లిమిటెడ్ (ఏహెచ్ఎల్) డైరెక్టర్ల బోర్డులు ఇందుకు సూత్రప్రాయ ఆమోదం తెలిపాయి. అయితే కొత్త కంపెనీ పేరును ఇంకా నిర్ణయించలేదు. ఈ విభజన, షేర్ల లిస్టింగ్ ప్రకియను 18 నుంచి 21 నెలల్లో పూర్తి చేయాలని ఏహెచ్‌ఈఎల్ భావిస్తోంది.ఈ విభజన ద్వారా ఏహెచ్‌ఈఎల్ ఈక్విటీలో 100 షేర్లు ఉన్న ప్రతి వాటాదారుకు.. కొత్తగా ఏర్పాటు చేసే ఫార్మసీ, డిజిటల్ హెల్త్ కంపెనీలో 195.2 షేర్లు లభిస్తాయి. విభజన ప్రక్రియ ప్రధానాంశాలు : తొలి దశలో ఫార్మసీ డిస్ట్రిబ్యూషన్, అపోలో 24/7 డిజిటల్ హెల్త్ ప్లాట్‌ఫామ్, రిమోట్ టెలిహెల్త్ వ్యాపారాలను ఏహెచ్‌ఈఎల్ నుంచి ప్రత్యేక కంపెనీగా విభజిస్తారు. రెండో దశలో అపోలో హెల్త్ కంపెనీని కొత్త కంపెనీలో విలీనం చేస్తారు. మూడో దశలో హోల్‌సేల్ ఫార్మా డిస్ట్రిబ్యూషన్ కంపెనీ కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్‌ను కొత్తగా ఏర్పాటు చేసిన కంపెనీలో విలీనం చేస్తారు. ఈ విభజనతో గత ఆర్థిక సంవత్సరం (202425)లో రూ.16,300 కోట్లుగా ఉన్న ఫార్మసీ, డిజిటల్ హెల్త్ విభాగాల ఆదాయం 2027 మార్చి నాటికి రూ.25,000 కోట్లకు చేరుతుందని అంచనా. విభజనతో ఏర్పడే కొత్త కంపెనీ పూర్తి భారతీయుల యాజమాన్యం, నిర్వహణలో ఉన్న కంపెనీ (ఐఓసీసీ) అవుతుంది. ఈ కొత్త కంపెనీకి అపోలో గ్రూప్ నిర్వహణలోని ఫ్రంట్ ఎండ్ ఫార్మా కంపెనీ అయిన అపోలో ఫార్మసీస్ లిమిటెడ్ (ఏపీఎల్) ఈక్విటీలో 100 శాతం వాటా ఉండనుంది. ఏహెచ్‌ఈఎల్‌కు కొత్త కంపెనీ ఈక్విటీలో 15 శాతం వాటా. కొత్తగా ఏర్పడే కంపెనీ బోర్డులోనూ ఏహెచ్‌ఈఎల్‌కు ఒక నామినీ డైరెక్టర్ పోస్టు. వాటాదారులు, రెగ్యులేటరీ సంస్థల ఆమోదం లభించిన తర్వాత కొత్త కంపెనీకి ఫ్రంట్ ఎండ్ ఫార్మా బిజినెస్ కంపెనీ అపోలో మెడికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఈక్విటీలోనూ 74.5 శాతం వాటా. అపోలో హెల్త్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ శోభన కామినేని.. కొత్తగా ఏర్పాటు చేసే కంపెనీకీ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. ఏహెచ్‌ఈఎల్ ప్రమోటర్లు అందరూ కొత్త కంపెనీ బోర్డులో సభ్యులుగా ఉంటారు. రేపటి డిజిటల్ తరం కోసం ముందుచూపుతో ఈ కొత్త కంపెనీని ఏర్పాటు చేస్తున్నాం.

# ఆ మెట్రో ప్రయాణికుల కోసం కీలక నిర్ణయం...

దేశంలోని ముఖ్య నగరాల్లో మెట్రో మార్గంతో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతున్నాయి. సిటీ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ లేకుండా మెట్రోలో సులభంగా ప్రయాణించగలుగుతున్నారు. ప్రయాణికుల కోసం మెట్రో సంస్థలు ఎప్పటికప్పుడు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా ఆ మెట్రో ప్రయాణికుల కోసం కీలక నిర్ణయం తీసుకుంది సంస్థ..గ్రీన్ లైన్‌లో పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ఢల్లీ మెట్రో ఆపరేటింగ్ నియమాలను మార్చింది. సోమవారం నుండి శుక్రవారం వరకు మెట్రో రెండు లూప్‌లలో నడుస్తుంది. బ్రిగేడియర్ హోషియార్ సింగ్ స్టేషన్ నుండి కీర్తి నగర్ వరకు, అలాగే ముండ్కా నుండి ఇంద్రలోక్ వరకు. ప్రతి మెట్రో కీర్తి నగర్ నుండి బహదూర్‌గఢ్‌కు వెళ్తుంది. ఇంద్రలోక్‌కు వెళ్లేవారు అశోక్ పార్క్ స్టేషన్‌లో దిగి మెట్రోను మారుస్తారు. ఇది ప్రయాణంలో 17 సెకన్లు ఆదా చేస్తుంది. అలాగే రెండు అదనపు రైళ్లు నడుస్తాయి. ఈ కారిడార్‌లో మెట్రో ఫ్రీక్వెన్సీ పెరుగుతుందని, మెట్రో మునుపటి కంటే తక్కువ సమయంలో అందుబాటులో ఉంటుందని ఢల్లీ మెట్రో చెబుతోంది. గ్రీన్ లైన్‌లో అశోక్ పార్క్ మెయిన్ స్టేషన్, కీర్తి నగర్ మధ్య ప్రత్యేక లూప్ లైన్ ఉంది. గ్రీన్ లైన్‌లో ప్రతిరోజూ 20 రైళ్లు నడుస్తాయి. రద్దీ సమయాల్లో కూడా ఈ కారిడార్‌లో నాలుగు నిమిషాల పది సెకన్ల నుండి ఎనిమిది నిమిషాల 20 సెకన్ల వ్యవధిలో రైళ్లు అందుబాటులో ఉంటాయి. కీర్తి నగర్ నుండి నడిచే ప్రతి రెండవ రైలు బహదూర్‌గఢ్‌లోని బ్రిగేడియర్ హోషియార్ సింగ్ మెట్రో స్టేషన్‌కు వెళుతుంది. ఇంద్రలోక్ నుండి బహదూర్‌గఢ్ వెళ్లడానికి ప్రయాణికులు రాజధాని పార్క్ స్టేషన్‌లో దిగి బహదూర్‌గఢ్ మెట్రోను ఎక్కగలుగుతారు. ఇది ప్రతి మెట్రో ప్రయాణంలో 17 సెకన్ల సమయం ఆదా చేస్తుంది. దీని వలన రోజంతా గ్రీన్ లైన్‌లో రెండు అదనపు మెట్రో రైళ్లు నడపడానికి వీలు కలుగుతుంది. ప్రయాణికుల నుండి వచ్చిన అభిప్రాయాల ఆధారంగా, బహదూర్‌గఢ్ కీర్తి నగర్ ఇండస్ట్రియల్ ఏరియా మధ్య మెరుగైన ట్రాఫిక్ కోసం ఈ చర్య తీసుకుంది. మెట్రో మునుపటిలాగే శని, ఆదివారాల్లో నడుస్తుంది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# కొత్త స్పోర్ట్స్ పాలసీకి కేంద్ర కేబినెట్ ఆమోదం

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ సోమవారం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకున్నది. ఉపాధి కల్పన, ఆవిష్కరణ, మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేసింది. కేంద్ర కేబినెట్ రూ.3లక్షల కోట్లకుపైగా విలువైన చారిత్రాత్మక కార్యక్రమాలకు ఆమోదం తెలిపింది. సమావేశం అనంతరం కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణ్ మీడియాతో మాట్లాడుతూ, ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం, పరిశోధన అభివృద్ధిఆవిష్కరణ పథకం, జాతీయ క్రీడా విధానం2025, తమిళనాడులో పరమకుడిరామనాథపురం జాతీయ రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించడానికి ఆమోదం తెలిపినట్లు ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసుకున్న ఈ నాలుగు ప్రధాన నిర్ణయాలు యువతకు సాధికారత కల్పించడం, ఆవిష్కరణకు దన్నుగా నిలువడం, క్రీడాకారులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు. తయారీ రంగంలో ఉపాధిని





పెంచడం లక్ష్యంగా పెట్టుకున్న ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం మొత్తం రూ. 1.07 లక్షల కోట్ల వ్యయంతో అమలు చేరయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో రెండు భాగాలున్నాయని చెప్పారు. కొత్తగా ఉద్యోగ అవకాశాలను సృష్టించే యజమానులకు ప్రోత్సాహకాలు ఉంటాయని.. దీర్ఘకాలిక శ్రామికశక్తిని కొనసాగించే వ్యాపారులకు ప్రతిఫలం ఇవ్వడం ద్వారా స్థిరమైన ఉపాధికి మద్దతు ఇస్తుందన్నారు.

గత కేంద్ర బడ్జెట్‌లో చేసిన ప్రకటనకు అనుగుణంగా ఉండే సమగ్ర ప్యాకేజీ అని తెలిపారు. ఈ పథకం భారత దేశ తయారీ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వృద్ధి ఇంజిన్‌గా ఉపయోగపడుతుందని కేంద్రమంత్రి చెప్పారు. రూ.లక్ష కేటాయింపుతో పరిశోధన అభివృదిఆవిష్కరణ పథకం భారత్‌లో బలమైన ఆవిరష్కరణ పర్యావరణ వ్యవస్థను నిర్మించేందుకు ఉద్దేశించిందని చెప్పారు. ఇంటర్నేషనల్ రోడ్ మ్యాప్ ఆధారంగా రూపొందించామన్నారు. ఇజ్రాయెల్, అమెరికా, సింగపూర్, జర్మనీ వంటి దేశాల్లో విజయవంతమైన నామూనాలను అధ్యయనం చేసిన తర్వాత అనుసంధన్ రీసెర్చ్ ఫౌండేషన్ తీసుకువచ్చినట్లు తెలిపారు. పరిశోధన ఆలోచనలను స్పష్టమైన ఉత్పత్తులుగా మార్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రోడ్డును రూ.1,853 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఇప్పటికే పంబన్ వంతెన దగ్గర డబుల్ లైన్ రహదారి ఉందని.. ధనుష్కోడి వరకు సముద్ర తీరానికి సంబంధించిన డీపీఆర్ కూడా జరుగుతోందని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని.. ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుందని.. రామనాథపురం ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలకు మద్దతు ఇస్తుందన్నారు.



## డీకే శివకుమార్‌కు 100 మంది ఎమ్మెల్యేల మద్దతు

**హైకమాండ్‌కు ఎమ్మెల్యే హెచ్చరిక**

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చ నడుస్తోంది. ముఖ్యమంత్రి పీఠంపై డీకే శివకుమార్, సీఎం సిద్ధరామయ్య ఇద్దరూ చెరో రెండున్నరేళ్లు ఉంటారని సమాచారం. ఈ క్రమంలో అక్టోబర్‌లో రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని కొందరు కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా చెబుతున్నారు. ఈ వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ ఇన్‌చార్జి, ఆ పార్టీ జనరల్ సెక్రటరీ రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా కర్ణాటక పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన పార్టీ ఎమ్మెల్యేలతో కూడా సమావేశం కానున్నట్లు తెలిసింది. ఈ గందరగోళం వేళ ఉప ముఖ్యమంత్రి డీకేకి సన్నిహితుడిగా పేరొందిన ఓ ఎమ్మెల్యే కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో మెజారిటీ ఎమ్మెల్యేలు 'మార్పు' కోరుకుంటున్నట్లు చెప్పారు. దాదాపు 100 మంది ఎమ్మెల్యేలు శివకుమార్‌కు మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. 'నేను ఒక్కడిని కాదు.. మెజారిటీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి మార్పు కోరుకుంటున్నారు. 100 మందికిపైగా ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌కు మద్దతు ఇస్తున్నారు. వారిలో చాలా మంది మార్పు కోసం ఎదురుచూస్తున్నారు. మంచి పాలన కోరుకుంటున్నారు. సిద్ధరామయ్యను తొలగించి.. డీకే శివకుమార్‌ను సీఎంని చేయాలి. ఆయన పార్టీ కోసం అవిశ్రాంతంగా పనిచేశారు. పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. కేపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పార్టీ అభివృద్ధి అందరూ చూశారు. అందుకే మెజారిటీ ప్రజలు ఆయన్నే సీఎంగా కోరుకుంటున్నారు. ముఖ్యమంత్రి మార్పు అంశం గురించి నేను సుర్జేవాలాతో మాట్లాడతాను. ఇప్పుడు మార్పు జరగకపోతే.. 2028లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారాన్ని నిలుపుకోలేదు. ప్రస్తుతం పార్టీ ప్రయోజనాల దృష్ట్యా సీఎం మార్పు చాలా అవసరం' అని అన్నారు.

## ట్రంప్ మాటలు సరికాదు



న్యూఢల్లీ: భారత్‌పాక్ మధ్య యుద్ధాన్ని తాను ఆపానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసుకుంటున్న ప్రచారాన్ని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తోసిపుచ్చారు. అందులో వాస్తవం లేదన్నారు. న్యూయార్క్‌లోని 'న్యూస్‌వీక్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జైశంకర్ మాట్లాడుతూ, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఫోనులో ప్రధాని మోదీతో మాట్లాడేటప్పుడు తాను అక్కడే ఉన్నానని, భారత్‌కు సంబంధించినంత వరకూ ట్రేడ్‌కూ, కాల్పుల విరమణకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు.

'మే 9వ తేదీ రాత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వాన్స్ ఫోను చేసినప్పుడు ప్రధానితో పాటు నేను కూడా ఉన్నాను. భారత్‌పై పాక్ పెద్దఎత్తున దాడి చేసే అవకాశం ఉందని వాన్స్ చెప్పారు. పాక్ దాడి చేస్తే దానికి దీటుగా సమాధానం ఇస్తామని వాన్స్‌తో మోదీ చెప్పారు' అని జైశంకర్ తెలిపారు. అదే రోజు రాత్రి భారత్‌పై పాక్ పెద్దఎత్తున దాడి చేసిందని, ఆ దాడులను భారత బలాలు అంతే వేగంగా, సమర్థవంతంగా తిప్పికొట్టాయని వివరించారు. ఆ మరుసటి రోజు ఉదయం తనకు, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోే మధ్య ఫోన్ సంభాషణలు జరిగాయని, పాకిస్థాన్ చర్చలకు రెడీగా ఉందని రోబియో చెప్పారని జైశంకర్ తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం తరువాత పాకిస్థాన్ మిలటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ కసిఫ్ అబ్దుల్లా నేరుగా డీజీఎంవో రాజీవ్ ఘాయ్‌కు ఫోన్ చేసి కాల్పులు విరమిద్దామని కోరినట్టు ఆయన వివరించారు. 'అసలు జరిగింది ఇదే' అని జైశంకర్ ప్రత్యేక ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఆర్థిక యుద్ధ చర్యగా జైశంకర్ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్ అభివృద్ధిని చూడలేక అక్కడి పర్యాటకాన్ని దెబ్బతీయాలనే ఆలోచనతోనే ఉగ్రవాదులు పహల్గాం దాడికి పాల్పడ్డారని చెప్పారు. మతపరమైన హింసను రెచ్చగొట్టేందుకు పర్యాటకులను మతం అడిగి మరీ ఉగ్రవాదులు కాల్చి చంపారని తెలిపారు. దీంతో ఉగ్రవాదులను శిక్షించాల్సిందేనని తాము నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

# భారత్‌కు వెల్లువెత్తిన ప్రవాసీల పంపకాలు

- **గతేడాదితో పోలిస్తే 14 శాతం పెరిగిన ప్రవాసీల పంపకాలు**
- **రెమిటెన్స్‌ల స్వీకరణలో ప్రపంచంలోనే భారత్ నంబర్ వన్**
- **అభివృద్ధి చెందిన దేశాల్లో ఉద్యోగావకాశాలు పెరగడమే కారణం**



విదేశాల్లో స్థిరపడిన భారతీయులు తమ కష్టార్జితాన్ని దేశానికి పంపడంలో సరికొత్త రికార్డు సృష్టించారు. 202425 ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి అందిన విదేశీ చెల్లింపులు (రెమిటెన్స్‌లు) ఏకంగా 135.46 బిలియన్ డాలర్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే ఇది 14 శాతం అధికమని ఆర్‌బీఐ విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

`ప్రపంచంలోనే భారత్ నంబర్ వన్

విదేశాల నుంచి సొమ్మును స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ప్రపంచ బ్యాంకు ఆర్థికవేత్తలు రూపొందించిన నివేదిక ప్రకారం, 2024 క్యాలెండర్ ఇయర్‌లో భారత్‌కు 129.4 బిలియన్ డాలర్ల చెల్లింపులు అందాయి. ఈ జాబితాలో 68 బిలియన్ డాలర్లతో మెక్సికో రెండో స్థానంలో, 48 బిలియన్ డాలర్లతో చైనా మూడో స్థానంలో ఉన్నాయి. ఫిలిప్పీన్స్ (40 బిలియన్ డాలర్లు), పాకిస్థాన్ (33 బిలియన్ డాలర్లు) ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. 2023లో కేవలం 1.2 శాతంగా ఉన్న రెమిటెన్స్‌ల వృద్ధి రేటు 2024లో ఏకంగా 5.8 శాతానికి పెరగడం గమనార్హం. ఈ భారీ పెరుగుదలకు అనేక అంశాలు దోహదం చేశాయి. ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత అమెరికా సహా ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) దేశాల్లో ఉద్యోగ మార్కెట్లు తిరిగి పుంజుకోవడం ప్రధాన కారణంగా నిలిచింది. ముఖ్యంగా అమెరికాలో విదేశీ ఉద్యోగుల నియామకాలు కరోనాకు ముందున్న స్థాయి కంటే 11 శాతం పెరిగాయి. దీనికి తోడు విదేశాలకు వలస వెళ్లే భారతీయుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. 1990లో 66 లక్షలుగా ఉన్న ప్రవాస భారతీయుల సంఖ్య, 2024 నాటికి 1.85 కోట్లకు చేరింది. వీరిలో దాదాపు సగం మంది గల్ఫ్ దేశాల్లోనే పనిచేస్తున్నారు. ఈ విదేశీ చెల్లింపులను ఆర్‌బీఐ ప్రైవేట్ బదిలీలుగా వర్గీకరించింది. 202425 జనవరిమార్చి త్రైమాసికంలోనే భారత్‌కు 33.9 బిలియన్ డాలర్లు అందాయి. ఈ రెమిటెన్స్‌లు, సాఫ్ట్‌వేర్ సేవలు (100 బిలియన్ డాలర్లకు పైగా), వ్యాపార సేవల (100 బిలియన్ డాలర్లకు పైగా) ద్వారా వస్తున్న ఆదాయంతో కలిసి దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా నిలుస్తున్నాయి. దేశ మొత్తం కరెంట్ అకౌంట్ రాబడుల్లో 40 శాతానికి పైగా ఈ మూడు రంగాల నుంచే వస్తుండటంతో కరెంట్ అకౌంట్ లోటు (సీఏడీ) అదుపులో ఉండటానికి ఇవి ఎంతగానో సహాయపడుతున్నాయి.



# ఎయిరిండియాకు తృటిలో తప్పిన ప్రమాదం

- **గాల్లో 900 అడుగులు కిందకు జారిపోయిన ఢల్లీ-వియన్నా విమానం**
- **ఘటనపై రంగంలోకి దిగిన డీజీసీఏ దర్యాప్తు**
- **ఇద్దరు పైలట్లను తాత్కాలికంగా విధుల నుంచి తొలగింపు**




అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాద విషాదం నుంచి దేశం ఇంకా తేరుకోకముందే ఎయిరిండియాకు చెందిన మరో విమానం పెను ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకుంది. ఢల్లీనుంచి వియన్నా వెళ్తున్న విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే గాల్లో ఒక్కసారిగా 900 అడుగుల కిందకు రావడంతో ప్రయాణికులు భయంతో వణికిపోయారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జూన్ 14న ఢల్లీనుంచి వియన్నాకు బయలుదేరిన ఎయిరిండియా బోయింగ్ 777 విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రతికూల వాతావరణం కారణంగా విమానం అకస్మాత్తుగా భూమివైపు దూసుకెళ్లింది. 900 అడుగుల మేర కిందకి దిగడంతో వెంటనే ప్రమాద హెచ్చరిక సిగ్నల్స్ మోగాయి. అప్రమత్తమైన పైలట్లు వెంటనే విమానాన్ని తమ నియంత్రణలోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. అప్పటికి అహ్మదాబాద్ దుర్ఘటన జరిగి రెండు రోజులు మాత్రమే అయింది. ఈ ఘటనతో విమానంలోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

**-రంగంలోకి డీజీసీఏ**

ఈ ఘటనను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తీవ్రంగా పరిగణించింది. తక్షణమే విచారణకు ఆదేశించడమే కాకుండా, ఆ విమానాన్ని నడిపిన ఇద్దరు పైలట్లను తాత్కాలికంగా విధుల నుంచి తొలగించింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ జూన్ 17న ఎయిరిండియా భద్రతా విభాగాధిపతికి డీజీసీఏ సమన్లు జారీ చేసింది. ఈ వరుస ఘటనల నేపథ్యంలో దేశంలోని ప్రధాన విమానాశ్రయాల్లో డీజీసీఏ ఇటీవల విస్తృత తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీల్లో విమానయాన భద్రతా వ్యవస్థల్లో పలు తీవ్రమైన లోపాలు ఉన్నట్లు గుర్తించింది. ఒక విమానాశ్రయంలో అరిగిపోయిన టైర్లతో ఒక విమానం నిలిచిపోయినట్లు, మరికొన్ని విమానాల్లో ఒకేరకమైన సాంకేతిక సమస్యలు పదేపదే తలెత్తినట్లు డీజీసీఏ తన నివేదికలో పేర్కొంది. ఒక చోట పైలట్లకు శిక్షణ ఇచ్చే సిమ్యులేటర్ సాఫ్ట్‌వేర్ కూడా అప్‌డేట్ చేయలేదని, అది ప్రస్తుత విమానం కాన్ఫిగరేషన్‌తో సరిపోలడం లేదని వెల్లడిరచింది. పర్యవేక్షణ, సమస్యల పరిష్కారంలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఈ అంశాలు స్పష్టం చేస్తున్నట్లు డీజీసీఏ అభిప్రాయపడిరది.

## హిమాచల్‌లో వర్ష బీభత్సం

- **నలుగురు మృతి, 16 మంది గల్లంతు**
- **చండీగఢ్-మనాలీ హైవేలోఅనేక చోట్ల విరిగిపడ్డా కొండచరియలు**




హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాలకు హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో బియాస్ నది ఉప్పొంగి ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తోంది. ఈ వర్షాలకు ఇప్పటి వరకూ మండి జిల్లాలో నలుగురు మరణించారు. కనీసం తొమ్మిది మంది వరద ప్రవాహంలో కొట్టుకుపోగా.. 19 మంది గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. ఇక ఇప్పటి వరకూ 99 మందిని రక్షించినట్లు చెప్పారు. ఈ వర్షాలకు పది ఇళ్లు, 12 గోశాలలు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. చండీగఢ్‌మనాలీ హైవేలోని మండిమనాలీ మార్గంలో అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడిరది. కొండచరియలు విరిగిపడిన కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా మంగళవారం మండిలోని అన్ని విద్యా సంస్థలను అధికారులు మూసివేశారు. కాంగ్రా, సిర్మౌర్, సోలన్ జిల్లాల్లోని పాఠశాలలను కూడా మూసివేశారు. మండి, సిర్మౌర్ జిల్లాల్లోని దాదాపు 250కిపైగా రహదారులను అధికారులు మూసివేశారు. అంతేకాదు 614 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 130 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. ఇక ఈ సీజన్‌లో వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య 23కి చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. పొరుగున ఉన్న ఉత్తరాఖండ్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈరోజు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. చమోలి, రుద్రప్రయాగ్, ఉత్తరకాశి, బాగేశ్వర్, పిథోరగఢ్ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఐఎండీ హెచ్చరికలతో అనేక జిల్లాల్లో పాఠశాలలను మూసివేశారు. చమోలిలో జులై 1 నుంచి 112వ తరగతి వరకూ అన్ని తరగతులకు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

## బాబా రాందేవ్ సంచలన వ్యాఖ్యలు

- **యాంటీ ఏజింగ్ మందులే షెఫాలీ ప్రాణం తీశాయన్న ప్రచారంపై రాందేవ్ స్పందన..**
- **ఆహార నియమాలు పాటిస్తే 100 ఏళ్లు యంగ్‌గానే ఉంటారన్న యోగా గురు**
- **పైపై మెరుగుల కన్నా అంతర్గత ఆరోగ్యం ముఖ్యమని రాందేవ్ హితవు**

ప్రముఖ నటి షెఫాలీ జరీవాలా అకాల మరణం తర్వాత యాంటీ ఏజింగ్ మందుల వాడకంపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో యోగా గురు బాబా రాందేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మనిషి సహజ ఆయుష్షు వందేళ్లు కాదని, సరైన జీవనశైలిని పాటిస్తే 150 నుంచి 200 ఏళ్ల వరకు జీవించవచ్చని ఆయన అన్నారు. షెఫాలీ జరీవాలా మృతిపై రాందేవ్ బాబా ఈరోజు ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిపై ఆందోళన వ్యక్తం చేశారు. ''మానవ శరీరం ఒక అద్భుతం. కానీ మన మెదడు, గుండె, కాలేయంపై మనమే ఎక్కువ భారం మోపుతున్నాం. 100 ఏళ్లలో తినాల్సిన ఆహారాన్ని 25 ఏళ్లకే తినేస్తున్నాం'' అని ఆయన అభిప్రాయపడ్డారు. తనకు 60 ఏళ్లు దాటినా యోగా, ఆహార నియమాలు, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి వల్లే సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని తెలిపారు. గతంలో నటుడు సిద్ధార్థ్ శుక్లా, ఇప్పుడు షెఫాలీ జరీవాలా లాంటి యువతరం అకాల మరణాలపై స్పందిస్తూ, ''వారి హార్డ్‌వేర్ బాగున్నా, సాఫ్ట్‌వేర్ లోపభూయిష్టంగా ఉంది. పైకి కనిపించే లక్షణాలు బాగానే ఉన్నా, శరీర వ్యవస్థ దెబ్బతింది'' అని ఆయన వ్యాఖ్యానించారు. పైపై మెరుగుల కన్నా అంతర్గత ఆరోగ్యం చాలా ముఖ్యమని ఆయన సూచించారు. మరోవైపు, షెఫాలీ మృతి కేసులో పోలీసుల దర్యాప్తు కీలక విషయాలను వెల్లడిరచింది. ముంబైలోని ఆమె నివాసంలో పోలీసులు రెండు పెట్టెల నిండా మందులను గుర్తించారు. వాటిలో చర్మ సౌందర్యం కోసం వాడే గ్లూటాథియోన్, విటమిన్ సి ఇంజెక్షన్లు, ఎసిడిటీ మాత్రలు ఉన్నట్లు తేలింది. ఆమె గత ఏడెనిమిదేళ్లుగా వైద్యుల పర్యవేక్షణ లేకుండా సొంతంగానే ఈ యాంటీ ఏజింగ్ చికిత్సలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. శరీరంలోని ప్రతి కణం సహజ జీవిత చక్రాన్ని దెబ్బతీసినప్పుడు గుండెపోటు వంటి ప్రమాదాలు జరుగుతాయని రాందేవ్ హెచ్చరించారు.









# త్వరలో ప్రేక్షకుల ముందుకు 'బ్లాక్ నైట్'

యువత మెచ్చే 'బ్లాక్ నైట్' శ్లోక ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న 'బ్లాక్‌నైట్' చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. అక్షయ్, మదన్ జంటగా నటించిన ఈ చిత్రానికి సతీష్ కుమార్ దర్శకత్వం వహించారు. సోమవారం సినిమా ట్రైలర్, పాటలను లాంచ్ చేశారు. శ్లోక ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న 'బ్లాక్ నైట్' చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. అక్షయ్, మదన్ జంటగా నటించిన ఈ చిత్రానికి సతీష్‌కుమార్ దర్శకత్వం వహించారు. సోమవారం సినిమా ట్రైలర్, పాటలను లాంచ్ చేశారు. యూత్‌ను మెప్పించే కథాంశమిదని, రియల్ లొకేషన్స్‌లో షూటింగ్ చేశామని దర్శకుడు సతీష్‌కుమార్ తెలిపారు. నేటి యువతరం మనోభావాలకు అద్దం పట్టే వినూత్నమైన కథతో తెరకక్కించామని నిర్మాత వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. కథానుగుణంగా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కు చాలా ప్రాముఖ్యత ఉంటుందని సంగీత దర్శకుడు విజయ్ బొల్లా తెలిపారు.

# ఈ నెల 24న 'హరిహర వీరమల్లు' విడుదల

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతోన్న ప్రతిష్టాత్మక ఫోక్లోర్ మూవీ 'హరిహర వీరమల్లు'. కొంతభాగం ఈ చిత్రాన్ని క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించగా, ప్రస్తుత దర్శకుడు ఎ.ఎం. జ్యోతికృష్ణ. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకరరావు భారీబడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 24న విడుదల కానుంది. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతోన్న ప్రతిష్టాత్మక ఫోక్లోర్ మూవీ 'హరిహర వీరమల్లు'. కొంతభాగం ఈ చిత్రాన్ని క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించగా, ప్రస్తుత దర్శకుడు ఎ.ఎం.జ్యోతికృష్ణ. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకరరావు భారీబడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 24న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ నెల 3న ఈ సినిమా ట్రైలర్ ఆవిష్కరణ జరుగనున్నది. ఇది పవన్‌కల్యాణ్ తొలి పాన్‌ఇండియా సినిమా. అలాగే ఆయన నటిస్తున్న తొలి జానపద చిత్రం. ఇందులో పవన్‌కల్యాణ్ రాబిన్‌హుడ్ తరహా పాత్రను పోషిస్తున్న విషయం తెలిసిందే. చరిత్రలో ఉన్న పాత్రలను తీసుకొని జానపద ధోరణిలో తీసిన కాల్పనిక కథాంశమిది. 'యానిమల్'లో తనదైన నటనతో ఆకట్టుకున్న బాబీడియోల్.. ఈ సినిమాలో మొఘల్ సామ్రాజ్యాధినేత ఔరంగజేబుగా కనిపించనున్నారు. ఈ సినిమా ప్రారంభంలో దర్శకుడు క్రిష్.. బాబీడియోల్‌కి సంబంధించిన కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు. కానీ 'యానిమల్'లో బాబీడియోల్ నటనను చూసిన తర్వాత దర్శకుడు జ్యోతికృష్ణ.. 'హరిహరవీరమల్లు'లో ఆయన పాత్రను రీక్రియేట్ చేశాయలని నిర్ణయించారు. బాబీడియోల్ పోషించిన ఔరంగజేబు పాత్రను కొత్తగా తీర్చిదిద్ది, మరింత శక్తివంతంగా మలిచారు. ఈ సందర్భంగా జ్యోతికృష్ణ మాట్లాడుతూ "యానిమల్'లో ఒక్క డైలాగ్ లేకుండా బాబీడియోల్




వ్యక్తపరిచిన హావభావాలు నన్ను ఆశ్చర్యానికి గురిచేశాయి. ఆయన ఇందులో పోషించిన ఔరంగజేబు పాత్రను మరింత శ్రద్ధతో తీర్చిదిద్దాను. ఆ పాత్ర వ్యక్తిత్వం, నేపథ్య కథ, ఆహార్యం వంటి అంశాల్లో కీలకమైన మార్పులు చేశాను. ఇందులో ఆయన అత్యంత శక్తివంతంగా కనిపిస్తారు.' అని తెలిపారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అనుపమ్‌ఖేర్, సత్యరాజ్, జిషు సేన్‌గుప్త, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వి.ఎస్, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, సమర్పణ: ఏ.ఎం.రత్నం, నిర్మాణం: మెగా సూర్య ప్రొడక్షన్స్.

# స్మోకింగ్ సన్నివేశాలకు దూరం..!

అగ్ర కథానాయిక రష్మిక మందన్న ఇటీవల లండన్‌లో 'వి ది విమెన్' పేరుతో నిర్వహించిన ఓ ఉత్సవంలో పాల్గొంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో కెరీర్‌తో పాటు వ్యక్తిగత విషయాలపై నిర్మొహమాటంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేసింది. సినిమాల్లో స్మోకింగ్ సన్నివేశాలకు దూరంగా ఉంటానని, వ్యక్తిగతం జీవితంలో కూడా ధూమపానాన్ని అస్సలు ప్రోత్సహించనని చెప్పింది. ఒకవేళ స్మోకింగ్ సన్నివేశాల్లో నటించాల్సి వస్తే ఆ సినిమాను వదులుకుంటాను కానీ..ఎట్టి పరిస్థితుల్లో అలాంటి సీన్స్‌కు ఒప్పుకోనని తెలిపింది. 'యానిమల్' సినిమా కంటెంట్‌పై వచ్చిన విమర్శలపై రష్మిక మందన్న స్పందించింది. ప్రతీ మనిషిలో మరో కోణం ఉంటుందని, దానినే దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చూపించారని చెప్పింది. 'ప్రేక్షకులకు ఆ సినిమా నచ్చింది. అందుకే మంచి కలెక్షన్స్ వచ్చాయి. ఓ సినిమా నచ్చడం, నచ్చకపోవడం అనేది ప్రేక్షకుల వ్యక్తిగత అభిరుచుల మీద ఆధారపడి ఉంటుంది' అని రష్మిక వివరించింది. ఇండస్ట్రీలో విజయాలు దక్కించుకోవడం కన్నా వాటిని నిలబెట్టుకోవడం చాలా కష్టమని ఆమె అభిప్రాయపడిరది.






# అల్లరి నరేశ్ కొత్త చిత్రానికి టైటిల్‌ను ఖరారు

అల్లరి నరేష్‌కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రానికి 'ఆల్కహాల్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ కూడా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఇందులో ఆయన ఆల్కహాల్‌లో మునిగిపోయినట్లుగా కనిపిస్తున్నారు. భ్రమ, వాస్తవిక ప్రపంచాలకు ప్రతీకలా ఆ పోస్టర్‌ను డిజైన్ చేసినట్లుగా అనిపిస్తున్నది. ఈ చిత్రానికి 'ఫ్యామిలీ డ్రామా' ఫేమ్ మోహర్‌తేజ్ దర్శకత్వం వహించనున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. రుహాణిశర్మ కథానాయికగా నటిస్తున్నది. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: జిజు సన్నీ, సంగీతం: గిబ్రాన్, నిర్మాణం: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, రచనదర్శకత్వం: మెహర్‌తేజ్.

# అందాలు ఆరబోస్తూ... 51ఏళ్ల ఈ హాట్ బ్యూటీ...

సినిమా ఇండస్ట్రీలో ఒకానొక సమయంలో హీరోయిన్స్ గా రాణించి ఆతర్వాత సినిమాలకు గుడ్ బై చెప్పిన వారు చాలా మంది ఉన్నారు. కెరీర్ పీక్‌లో ఉండగానే నటనకు గుడ్ బై చెప్పిన హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. కొంతమంది పెళ్లి చేసుకొని సినిమాలకు గుడ్ బై చెప్తే మరికొంతమంది మాత్రం ఇతర బిజినెస్‌లలో బిజీగా మారిపోయారు. ఈ అమ్మడు మాత్రం చాలా స్పెషల్

మొదటి భర్తకు విడాకులు.. తనకన్నా 12 ఏళ్ల చిన్నవాడితో ఎఫైర్.. ఇప్పుడు సింగిల్ సింతకాయ్... గత ఏడాది సినిమా ఇండస్ట్రీలో పెళ్లిబాజాలు గట్టిగానే మోగాయి. యంగ్ హీరోలు, హీరోయిన్ చాలా మంది పెళ్లి పీటలెక్కారు. కొంతమంది మాత్రం ఇంకా సింగిల్ గానే ఉంటున్నారు. నాలుగు పదుల వయసు దాటినా కూడా ఇప్పటికీ సింగిల్ గానే ఉంటున్నారు కొందరు భామలు. ఈ అమ్మడు మరీ రాడ్ సింగిల్ అనే చెప్పాలి ఏకంగా 51 ఏళ్ళు దాటినా కూడా ఇప్పటికే పెళ్లి మాట ఎత్తకుండా ఉంటుంది. మొన్నటివరకు ఓ యంగ్ హీరోతో యవ్వారం నడిపింది. ఇప్పుడు అతన్ని కూడా వదిలిపెట్టింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? తెలుగులో మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్ హీరోలతో ఆడిపాడిరది ఆ అమ్మడు. ఇంతకూ ఆమె ఎవరో గుర్తుపట్టారా.? చాలా ఫేమస్ ఆమె... మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్ హీరోలతో స్టెప్పులేసిన ఆ బ్యూటీ ఎవరో కాదు బాలీవుడ్ హాట్ బ్యూటీ మలైకా అరోరా. ఈ బ్యూటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాలీవుడ్‌లో చాలా ఫేమస్ ఈ చిన్నది. ముఖ్యంగా స్పెషల్ సాంగ్స్ కు పెట్టింది పేరు ఈ అమ్మడు. తెలుగులోనూ ఈ చిన్నది స్పెషల్ సాంగ్స్ చేసింది. మహేష్ బాబు హీరోగా నటించిన అతిథి సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది మలైకా.. అలాగే పవన్ కళ్యాణ్ నటించిన గబ్బర్ సింగ్ సినిమాలో నూ స్పెషల్ సాంగ్ చేసింది ఈ చిన్నది. బాలీవుడ్ లో ప్రస్తుతం ఈ చిన్నది పలు టీవీ షోల్లో కనిపించి ఆకట్టుకుంటుంది. ఇక ఈ బ్యూటీ సల్మాన్ ఖాన్ సోదరుడిని పెళ్లి చేసుకొని ఆతర్వాత అతనికి విడాకులు ఇచ్చింది. ఆతర్వాత యంగ్ హీరో అర్జున్ కపూర్ తో ప్రేమాయణం సాగించింది. తనకన్నా చాలా చిన్నవాడైన అర్జున్ తో చాలా కాలం ప్రేమాయణం నడిపింది. ఇటీవలే ఈ ఇద్దరూ బ్రేకప్ చెప్పుకున్నారు. ప్రస్తుతం సింగిల్ గా ఉంటుంది మలైకా.. ఇక సోషల్ మీడియాలో అందాలు ఆరబోస్తూ ఓ రేంజ్‌లో ఫోటోలు షేర్ చేస్తుంది 51ఏళ్ల ఈ హాట్ బ్యూటీ.






# ఇండస్ట్రీలో 23ఏళ్లుగా... ఇప్పుడు నటనకు గుడ్ బై...

సినీ ఇండస్ట్రీలో ఒకప్పుడు హీరోయిన్స్ గా రాణించి ఇప్పుడు సినిమాలకు గుడ్ బై చెప్పిన వారు చాలా మంది ఉన్నారు. అలాంటి వారిలో ఈ హీరోయిన్ ఒకరు. ఆమె చేసిన సినిమాలన్నీ సూపర్ హిట్. కెరీర్ పీక్ లో ఉండగానే నటనకు గుడ్ బై చెప్పేసింది. నటనకు దూరమైన ఆ అమ్మడు ఇప్పుడు ఏం చేస్తుందంటే.. సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ ఇప్పుడు సినిమాలు తగ్గించి ఇతర బిజినెస్ ల్లో బిజీ అయిపోయారు. కొంతమంది పెళ్లి చేసుకొని సెటిల్ అయ్యారు. అందం అభినయం ఉండి సినిమాలకు దూరం అయినవారు ఉన్నారు. పై ఫొటోలో కనిపిస్తున్న హీరోయిన్ కు ఇండస్ట్రీలో విపరీతమైన క్రేజ్ ఉంది. ఆమెకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఎక్కువే అవకాశాలు కూడా ఎక్కువగానే వచ్చాయి ఈ చిన్నదానికి. కానీ ఊహించని విధంగా సినిమాలకు దూరం అయ్యింది. దాంతో ఆమె ఫ్యాన్ తెగ ఫీల్ అయ్యారు. అసలు ఎందుకు హీరోయిన్ గా చేయడం లేదు అని తెగ ఆలోచిస్తున్నారు. పెళ్లి కూడా చేసుకోలేదు, వేరే బిజినెస్ ల్లో కూడా అడుగుపెట్టలేదు. అయినా హీరోయిన్ గా చేయడం లేదు. ఇంతకూ ఆ అమ్మడు ఎవరో తెలుసా.? పై ఫొటోలో కనిపిస్తున్న భామ అందానికి ఆధార్ కార్డు లాంటి భామ చార్మీ కౌర్ . ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. మాస్, లక్ష్మి, స్టైల్, మంత్ర, జ్యోతి లక్ష్మిఇలా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది ఈ అమ్మడు. తన నటనతో పాటు గ్లామర్ పరంగాను మంచి మార్కులు కొట్టేసింది ఈ బ్యూటీ. హీరోయిన్ గా పీక్స్ లో ఉండగానే ఛార్మి నటనకు గుడ్ బై చెప్పేసింది. నిర్మాతగా మారి ఇప్పుడు సినిమాలు చేస్తుంది ఈ పంజాబీ భామ. డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తో ప్రొడ్యూసర్ గా ఛార్మి పార్ట్నర్ షిప్ మొదలు పెట్టింది. పూరి జగన్నాథ్ తో కలసి ఛార్మి 8 చిత్రాలు నిర్మించింది. వాటిలో జ్యోతి లక్ష్మి, ఇస్మార్ట్ శంకర్ సినిమాలు మాత్రమే హిట్ అయ్యాయి. ఇదిలా ఉంటే ఓ ఇంటర్వ్యూలో కృష్ణవంశీ ఛార్మి గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఛార్మి చాలా డెడికేషన్ తో వర్క్ చేస్తుంది. ఛార్మి అద్భుతమైన నటి%ౌ% అందులో తిరుగులేదు. కానీ ఆమె ఎందుకు అంతగా సక్సెస్ కాలేదు అనేది అర్థంకావడం లేదు.. అది పూర్తిగా బ్యాడ్ లక్ అని చెప్పాలి. ఆమె డెడికేషన్ లెవల్స్ సూపర్ గా ఉంటాయి. సినిమా కోసం ఎంత కష్టమైన చేస్తుంది. దెబ్బలు తగిలి రక్తం వస్తునప్పటికీ పట్టించుకోకుండా నటిస్తూనే ఉంటుంది. శ్రీ ఆంజనేయం, చక్రం లాంటి చిత్రాల్లో కొన్నిసార్లు అలా జరిగింది అని కృష్ణవంశీ చెప్పకొచ్చారు.

# వివాదంలో 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'

మలయాళ చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సెన్సార్ బోర్డుతో వివాదంలో చిక్కుకుంది. బాధిత మహిళ పాత్రకు 'జానకి' అనే పేరుపెట్టడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసిన సెన్సార్ బోర్డు, సినిమా సర్టిఫికేట్ జారీకి నిరాకరించింది. సినిమా పై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేయడంతో కోర్టుని ఆశ్రయించారు మేకర్స్. ఈ మధ్యకాలంలో సినిమాల పై ఎన్నో రకాల అభ్యంతరాలు వస్తున్నాయి. సినిమాల్లో ఏదో ఒక సన్నివేశం పై అభ్యంతరాల వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల విడుదలై మంచి విజయాన్ని అందుకున్న కన్నప్ప సినిమాపై కూడా బ్రాహ్మణ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లేపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# టీమిండియాకు ఇక తిరుగులేనట్టేనా..?



ఇంగ్లాండ్‌తో జరిగే రెండవ టెస్ట్ మ్యాచ్‌కు ముందు స్టార్ ప్లేయర్ అందుబాటులో ఉండటం టీం ఇండియాకు గుడ్ న్యూస్. అసిస్టెంట్ కోచ్ ధృవీకరించిన ఈ విషయం అభిమానులను ఉత్సాహపరిచింది. అయితే, అతన్ని కచ్చితంగా ప్లేయింగ్లోకి తీసుకుంటారనే దానిపై ఇంకా స్పష్టత లేదు. ఇంగ్లాండ్‌తో జరిగే రెండో టెస్ట్‌కు ముందు టీమిండియాకు ఒక అదిరిపోయే గుడ్ న్యూస్ అందింది. మన ప్రధాన అస్త్రం జస్ప్రీత్ బుమ్రా రెండో టెస్టుకు అందుబాటులో ఉన్నాడని అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కటే ధృవీకరించాడు. అయితే జూలై 2న ప్రారంభమయ్యే ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో బుమ్రా కచ్చితంగా ఆడతాడనే విషయంపై టీమ్ మేనేజ్‌మెంట్ ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ''అతను ఆటకు అందుబాటులో ఉన్నాడు. అయితే బుమ్రా ఐదు టెస్టుల్లో మూడు మాత్రమే ఆడతాడనే విషయం మాకు సిరీస్ ఆరంభానికే ముందే తెలుసు. తొలి టెస్ట్ నుండి కోలుకోవడానికి అతనికి ఎనిమిది రోజులు సమయం ఉంది. కానీ పరిస్థితులు, పనిభారం, తదుపరి నాలుగు ఆటలకు మేం బుమ్రాను ఎలా సిద్ధంగా ఉంచాలనే విషయంపై నిర్ణయం తీసుకోలేదు,'' అని టెన్ డక్కటే తెలిపాడు. జూలై 2న బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లాండ్‌తో ప్రారంభం కానున్న రెండో టెస్టుకు ముందు టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌లో బుమ్రా పూర్తి ఫిట్‌గా బౌలింగ్ చేస్తూ కనిపించాడు . ఈ స్పీడ్‌స్టర్‌కి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో అతను తప్పక గెలవాల్సిన మ్యాచ్ కోసం ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తిరిగి రావచ్చనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఈ ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ తొలి మ్యాచ్‌లో 43.4 ఓవర్లు వేసిన జస్ప్రీత్ బుమ్రా, మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడే ఛాన్స్ ఉంది. కానీ భారత్ 01తో వెనుకబడి ఉండటంతో పాటు, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణ నేతృత్వంలోని పేస్ అటాక్ తొలి మ్యాచ్‌లో పెద్దగా ప్రభావం చూపకపోవడంతో బుమ్రాను ఆడిరచాల్సిందే అనే ఆలోచనలో టీమ్ మేనేజ్‌మెంట్ ఉంది. బుమ్రా పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని, గాయం గురించి ఎటువంటి ఆందోళనలు లేవని భారత అసిస్టెంట్ కోచ్ తాజాగా పేర్కొనడంతో ఒక రెండో టెస్టులో బుమ్రా ఆడటం ఖాయంగా కనిపిస్తోందని భారత క్రికెట్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో బుమ్రాకు సపోర్ట్‌గా సిరాజ్ కూడా వికెట్లు తీయాల్సిన అవసరం ఉందని అంటున్నారు.



# కెప్టెన్ కూల్ ధోనీ...

కెప్టెన్ కూల్ అం టే క్రికెట్ అభిమానులకు వెంటనే స్ఫురించే పేరు ధోనీ. మైదానంలో ఎంతో ఒత్తిడి ఉన్నా.. ప్రశాంతంగా తనదైన వ్యూహాలను అమలు చేయడం ధోనీ స్టైల్. ఇప్పుడు ఆ కెప్టెన్... మైదానంలో ఎంతో ఒత్తిడి ఉన్నా.. ప్రశాంతంగా తనదైన వ్యూహాలను అమలు చేయడం ధోనీ స్టైల్. ఇప్పుడు ఆ 'కెప్టెన్ కూల్'నే మహీ ట్రేడ్ మార్క్‌గా మార్చాడు. క్రీడలకు సంబంధించి ట్రైనింగ్, ఇతరత్రా సౌకర్యాల కింద 'కెప్టెన్ కూల్' పేరును రిజిస్టర్ చేశాడు. ఈ నెల 5న ఇందు కోసం దరఖాస్తు చేసుకోగా.. వెంటనే ఆమోదించారు. ఈ నెల 16న ట్రేడ్ మార్క్ జర్నల్‌లో పబ్లిష్ కావడం విశేషం. అయితే, ప్రభాస్కిల్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇంతకంటే ముందే 'కెప్టెన్ కూల్' టైటిల్ కోసం దరఖాస్తు చేసినా.. మార్చుకోవాలని సూచించినట్టు సమాచారం.



# ఇద్దరు స్పిన్నర్లు పక్కా..! బుమ్రా అనుమానమే..

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ కొత్త సీజన్‌ను ఓటమితో ఆరభించిన భారత జట్టు బోణీ కోసం కాచుకొని ఉంది. బుమ్రా ఆడడంపై సందేహాలు నెలకొన్న వేళ అసిస్టెంట్ కోచ్ రియాన్ టెన్ డస్చేట్ తుదిజట్టుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.
లీడ్స్‌లో చేతికందిన మ్యాచ్‌ను తన్నుకుపోయిన ఇంగండ్‌కు చెక్ పెట్టి సిరీస్‌లో నిలవాలని టీమిండియా భావిస్తోంది. ఎడ్జ్‌బాస్టన్‌లో ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆడడంపై సందేహాలు నెలకొన్న వేళ అసిస్టెంట్ కోచ్ రియాన్ టెన్ డస్చేట్ తుదిజట్టుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన తమ ప్రణాళికల గురించి, జట్టు కూర్పు గురించి వెల్లడిరచాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో రెండోదైన ఎడ్జ్‌బాస్టన్ టెస్టు కోసం ఇంగ్లండ్ తుది జట్టును ప్రకటించింది. దాంతో, భారత జట్టులో ఎవరెవరు ఉంటారు? అనే ఆసక్తి అందరిలో మొదలైంది. బుమ్రాకు విశ్రాంతి నిస్తారా? కుల్దీప్ యాదవ్ ఎంట్రీ ఖాయమేనా? అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్న వేళ డస్చేట్ తుదిజట్టుపై స్పష్టతనిచ్చాడు. బుమ్రా అందుబాటులోనే ఉన్నాడు. ఐదింటిలో అతడు కనీసం మూడు మ్యాచ్‌లు ఆడుతాడని మాకు ముందుగానే తెలుసు. వర్క్‌లోడ్‌తో ఇబ్బంది పడిన బుమ్రా కోలుకునేందుకు ఎనిమిది రోజుల సమయం దొరికింది. అయితే.. పరిస్థితులను బట్టి అతడి సేవల్ని ఉపయోగించుకోవాలని భావిస్తున్నాం. సో.. ఎడ్జ్‌బాస్టన్‌లో బుమ్రా ఆడడంపై 24 గంటల్లో నిర్ణయం తీసుకుంటాం. ఇద్దరు స్పిన్నర్లు జట్టులో ఉంటారని కచ్చితంగా చెప్పగలను. జడేజా, కుల్దీప్, వాషింగ్టన్ సుందర్.. వీరంతా బ్యాటింగ్ చేయగల సమర్థులే. కానీ.. ఎడ్జ్‌బాస్టన్‌లో పిచ్‌ను బట్టి ఈ ముగ్గురిలో ఇద్దరిని తీసుకుంటాం అని డస్చేట్ వెల్లడిరచాడు. జూన్ 2 బుధవారం ఆతిథ్య జట్టుతో టీమిండియా తలపడనుంది. సిరీస్‌లో మరింత వెనకబడకూడదంటే మ్యాచ్‌లో గెలిచితీరాల్సిందే. తొలి టెస్టులో ఐదు సెంచరీలు బాదినప్పటికీ.. బౌలింగ్ యూనిట్ వైఫల్యంతో ఓడిపోయింది భారత జట్టు. ఈసారి ఆ పొరపాట్లకు తావివ్వకుండా సిరీస్‌ను సమం చేయడమే లక్ష్యంగా ఆడనుంది గిల్ బృందం.

# పాలమూరు ఎన్‌ఆర్‌ఐ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో లక్ష చెస్ బోర్డుల పంపిణీ

పాలమూరు ఎన్‌ఆర్‌ఐ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో మొదలైన చెస్‌నెట్‌వర్క్ బృహత్తర కార్యక్రమానికి సిద్ధమైంది. తెలంగాణ గ్రామీణ, గిరిజన, పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను మరింత తీర్చిదిద్దే ఉద్దేశంతో గొప్ప ఆలోచనతో ముందుకువచ్చింది. ఆదివారం రవీంద్ర భారతి వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెస్ నెట్‌వర్క్ సహాయంతో తెలంగాణ వ్యాప్తంగా లక్ష చెస్ బోర్డులు పంపిణీ చేసేందుకు పాలమూరు ఎన్‌ఆర్‌ఐ ఫోరం ప్రతినిధులు ముందుకువచ్చారు. చెస్ ద్వారా రాష్ట్రంలోని ప్రతిభ కల్గిన నిరుపేద విద్యార్థులకు అండగా నిలువాలన్న సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు కావాల్సిన ఆలోచన, శక్తి సామర్థ్యాలను చెస్ ద్వారా అలవరిచేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా చెస్ బోర్డులను పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేదకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, ఎన్‌ఆర్‌ఐ ఫోరం ప్రతినిధులు సుధీర్, రవిమేరెడ్డి, శ్రీధర్, మదన్‌మోహన్, సంజయ్‌కుమార్, కందిరవి, విమల పాల్గొన్నారు.





# నయన శ్రీ పసిడి ధమాకా

డెహ్రాడూన్ (ఉత్తరాఖండ్) వేదికగా జరిగిన 20వ జాతీయ షార్ట్‌ట్రాక్ ఐస్ స్పీడ్ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ స్కేటర్ తాల్లూరి నయన శ్రీ పసిడితో అదరగొట్టింది. సోమవారం ముగిసిన టోర్నీ బాలికల అండర్ 19 విభాగంలో 500 మీటర్లు, 1000 మీ., 1500 మీ. విభాగాల్లో నయన శ్రీ మూడు స్వర్ణాలతో మెరిసింది. తద్వారా వరసగా మూడో ఏడాది పసిడి పతకాలు సాధించి హ్యాట్రిక్ పూర్తి చేసింది. అద్భుత ప్రదర్శన కనబరిచిన నయనను.. ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మిత్‌సింగ్, జాతీయ స్కేటింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అమితాబ్‌శర్మ అభినందించారు.

# రాష్ట్ర యువ లిఫ్టర్ వైష్ణవికి స్వర్ణం

దావనగెరె (కర్నాటక) వేదికగా జరిగిన 43వ జాతీయ సీనియర్ మహిళల ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో రాష్ట్ర యువ లిఫ్టర్ వైష్ణవి మహేశ్ స్వర్ణ పతకంతో మెరిసింది. సోమవారం జరిగిన మహిళల 84కిలోల కేటగిరీలో వైష్ణవి.. 555 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. సీనియర్ లిఫ్టర్లకు దీటైన పోటినిస్తూ ముందుకు సాగిన వైష్ణవి.. స్కాట్‌లో 222 కిలోలు, బెంచ్‌ప్రెస్‌లో 127కిలోలు, డెడ్‌లిఫ్ట్‌లో 205 కిలోల బరువులు ఎత్తి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. ఇదే విభాగంలో అశ్లేష (552, మహారాష్ట్ర), అస్వతి (460, కేరళ) వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.



# ఎలైట్ మహిళల బాక్సింగ్ టోర్నీ టైటిల్ పోరుకు నిఖత్, లవ్లీనా...

స్థానిక సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వేదికగా జరుగుతున్న మహిళల ఎలైట్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత స్టార్ బాక్సర్లు నిఖత్ జరీన్, లవ్లీనా బొర్గోహై ఫైనల్‌కు దూసుకెళ్లారు. వీరికి తోడు నీతూ గంఘాస్, స్విటీ బూర సైతం తుది పోరుకు అర్హత సాధించారు. జాతీయ బాక్సింగ్ సమాఖ్య(బీఎఫ్‌ఐ) సహకారంతో తెలంగాణ బాక్సింగ్ అసోసియేషన్ నిర్వహిస్తున్న టోర్నీలో సోమవారం జరిగిన 51కిలోల సెమీస్ బౌట్‌లో నిఖత్.. 50 తేడాతో లక్ష్య (తమిళనాడు)పై అలవోక విజయం సాధించింది. ఆది నుంచే తనదైన దూకుడు కనబరిచిన నిఖత్ పదునైన పంచ్‌లతో ప్రత్యర్థి భరతం పట్టింది. ఏ మాత్రం అవకాశమివ్వకుండా చెలరేగుతూ కీలక పాయింట్లు ఖాతాలో వేసుకుంది. ఫైనల్లో ఆర్‌ఎస్‌పీబీ బాక్సర్ జ్యోతితో నిఖత్ తలపడుతుంది. మరోవైపు 75కిలోల సెమీస్ బౌట్‌లో లవ్లీనా బొర్గోహై..ఆర్‌ఎస్‌సీతో స్నేహ(యూపీ)ని ఓడిరచింది. 48కిలోల సెమీస్‌లో నీతు.. మంజురాణి (రైల్వేస్)పై, 80కిలోల సెమీస్‌లో స్విటీ 50తో బబితా బిస్త(ఆల్ ఇండియా పోలీస్)పై, అంక్షిత బొరో..50తో అమితకుందు(ఏఐపీ)పై గెలిచి ముందంజ వేశారు. వీరికి తోడు ప్రీతి, తను, అల్ఫియా పఠాన్ ఫైనల్లోకి ప్రవేశించారు.





# తిరోగమనంలో మన 'స్టిక్'

భారత పురుషుల హాకీ జట్టు నెల రోజుల క్రితం వరకు కూడా ప్రపంచంలో బలమైన జట్లలో ఒకటిగా కనిపించింది. వరుస విజయాలు, ఫామ్‌లో చూస్తే సరైన దిశలో నడుస్తున్నట్లుగా, మున్ముందు మరింత మెరుగైన ప్రదర్శనతో దూసుకుపోయే సత్తా ఉన్న టీమ్‌లా అనిపించింది. ఇదే ఉత్సాహంతో యూరోపియన్ టూర్‌కు జట్టు సిద్ధమైంది. అయితే నెల రోజులు తిరిగేసరికి పరిస్థితి అంతా మారిపోయింది. ఇంతకాలం ఆశలు రేపిన జట్టు ఇదేనా అన్న తరహాలో ప్రొ లీగ్‌లో పేలవమైన ఆటను చూపించింది. ఆటగాళ్లతో పాటు కోచ్‌లు కూడా అంచనాలకు పూర్తి భిన్నంగా విఫల ప్రదర్శనతో వెనుదిరిగారు. పురుషుల జట్టుతో పోలిస్తే భారత మహిళల బృందం మరింత నాసిరకం ఆటను ప్రదర్శించింది. ఎంతో అనుభవం ఉన్నా... లీగ్‌లో కనీస స్థాయిలో ప్రమాణాలు కూడా చూపించకుండా చతికిల పడింది. మున్ముందు ప్రతిష్టాత్మక ఈవెంట్లు జరగనున్న నేపథ్యంలో ఈ రెండు టీమ్‌లు ఏమాత్రం పట్టు సాధిస్తాయనేది చూడాలి.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in